

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 11 నవంబరు 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 261


డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక...

# అసలు దొంగలు





- శరత్ చంద్రారెడ్డి అరెస్టుతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు
- వివేకా కేసులో మాదిరిగానే ఈడి అధికారులపై ట్రైడెంట్ సిఇఓ ఎదురుకేసు
- చందన్ ఫిర్యాదుతో అసలు దొంగలను తేల్చేపనిలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్
- ప్రధాని పర్యటన పేరుతో ఎ2వేసిన కుప్పిగంతులన్నీ వృధా!
- డిల్లీలిక్కర్ లో 30శాతం వ్యాపారం శరత్ చంద్రారెడ్డిదేనన్న ఈడి
- 100 కోట్లు ముడుపులు ఇచ్చారన్న కస్టడీ రిపోర్టుతో జె-గ్యాంగ్ ఉక్కిరి బిక్కిరి
- స్టాక్ మార్కెట్‌లో కుప్పకూలిన అరబిందో షేర్లు..11.5% నష్టాల్లో ట్రేడ్

4

పన్నులు కట్టకపోతే...
పథకాలు నిలిపేస్తామని

## బ్లాక్ మెయిలా?

టిడిపి యువనేత లోకేష్ మండిపాటు



5

తెలంగాణా గడ్డపై

## టిడిపికి గత వైభవం

- తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నెముక!
- తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుప్రజల గుండెల్లో టిడిపి
- ఆర్థిక అసమానతల తొలగించడమే తెలుగుదేశం లక్ష్యం
- కాసాని ప్రమాణ స్వీకారోత్సవ సభలో చంద్రబాబునాయుడు
- అంగరంగ వైభవంగా జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకారం

10



# మహాపురుషుడి మైలురాళ్లు



## బహుముఖ ప్రజ్ఞాశాలి

1941-42 సంవత్సరానికిగాను
జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన
పోటీలో బహుమతి గెలుచుకున్న
బహుముఖ ప్రజ్ఞాశాలి
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్థన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## తిరుపతిలో ఐఐఎస్ఈఆర్

దేశంలో 7వ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్
ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్
250 ఎకరాలలో 2015లో
నెలకొల్పారు మన చంద్రన్న

IISER TIRUPATI

- టి.డి. జనార్థన్






వికాసవంతమైన
జాతి ఆవిర్భావం కోసం
సమానావకాశాలు
అందరికీ పంచి ఇచ్చేదే
నిజమైన ప్రజాస్వామ్యం.
#100YearsOfNTR #NTRLivesOn


ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
126
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
సి.పి.ఎస్ రద్దు చేస్తాం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తాం.
నేడు
సీయంగా బాధ్యతలు
చేపట్టి నాలుగేళ్లు
గడుస్తున్నా హామీ అమలు
చేయలేదు.
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

- శరత్ చంద్రారెడ్డి అరెస్టుతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు
- వివేకా కేసులో మాదిరిగానే ఈడి అధికారులపై ట్రైడెంట్ సిఇఓ ఎదురుకేసు
- చందన్ ఫిర్యాదుతో అసలు దొంగలను తేల్చేపనిలో ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్
- ప్రధాని పర్యటన పేరుతో ఎ2వేసిన కుప్పిగంతులన్నీ వృధా!
- డిల్లీలిక్కర్ లో 30శాతం వ్యాపారం శరత్ చంద్రారెడ్డిదేనన్న ఈడి
- 100 కోట్లు ముడుపులు ఇచ్చారన్న కస్టడీ రిపోర్టుతో జె-గ్యాంగ్ ఉక్కిరి బిక్కిరి



# డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక అసలు దొంగలు!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - న్యూడిల్లీ)

డిల్లీలో లిక్కర్ స్కామ్‌లో పాపాల పుట్ట బద్దలవుతోంది. ప్రధాని మోడీని ఎలాగైనా ప్రసన్నం చేసుకొని ఎలాగైనా తమ బినామీని కేసునుంచి బయటపడేయాలని వారంరోజులుగా విశాఖపట్నంలో ఎ2 విజయసాయిరెడ్డి వేసిన కుప్పిగంతులన్నీ వృధా అయ్యాయి. ఈ స్కామ్‌లో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న అరబిందో ఫార్మా డైరక్టర్ పినాక శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబు(ఎ1, ఎ2ల బినామీలు)లను ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ గురువారం డిల్లీలో అరెస్టుచేసింది. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి ఎ2 విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్‌రెడ్డికి స్వయానా సోదరుడు. "ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా శరత్ చంద్రారెడ్డి పలుమార్లు ఈఎండిలు చెల్లించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డిని కీలక సూత్రధారిగా ఉన్నారు, ఢిల్లీ లిక్కర్‌మార్కెట్‌లో 30 శాతం వ్యాపారాన్ని ఈయన తనగుప్పిట్లో పెట్టుకున్నారు, బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా 9 రిటైల్ జోన్స్‌ని శరత్‌రెడ్డి పొందారు. శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన బినామీ సంస్థ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు ముడుపులుగా చెల్లించారు" అని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ సిబిఐ కోర్టుకు సమర్పించిన కస్టడీ రిపోర్టులో సంచలనాత్మక వివరాలు వెల్లడించింది. దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఢిల్లీ లిక్కర్‌స్కామ్ కేసులో ఒక్కొక్కటిగా వాస్తవాలు బయల్పడుతుండటంతో తాడేపల్లి ప్యాలెస్‌లో అలజడి మొదలైంది. అరబిందో డైరక్టర్ శరత్‌చంద్రారెడ్డి, వినయ్‌బాబులను వారం రోజుల కస్టడీకి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చిన సిబిఐ ప్రత్యేక కోర్టు... తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదావేసింది. డిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక ఎ1, ఎ2లు ఉన్నారని ఈ స్కామ్ బయల్పడినప్పటినుంచి తెలుగుదేశం పార్టీ ఆధారాలతో సహా ప్రజల ముందుకు తెచ్చింది. లిక్కర్ స్కామ్లోచ కీలకంగా వ్యవహరించిన శరత్‌చంద్రారెడ్డి, వినయ్బా పబులను మూడు రోజులపాటు ఢిల్లీలో రహస్యంగా ప్రశ్నించిన ఈడి పలు కీలక ఆధారాలు సేకరించింది. శరత్‌చంద్రారెడ్డి, వినయ్‌బాబుల కస్టడీ కోసం ఈడి వేసిన కస్టడీ పిటిషన్‌లో పలు విభ్రాంతికరమైన విషయాలు వెలుగులోకివచ్చాయి.డిల్లీలో శరత్‌చంద్రారెడ్డి, వినయ్బిబులకు కోట్ల రూపాయల మద్యం వ్యాపారం ఉందని, అరబిందో ఫార్మా కంపెనీలో కీలక డైరెక్టర్‌గా ఉన్న శరత్‌చంద్రారెడ్డి ఈ వ్యవహారంలో కీలక సూత్రధారిగా ఉన్నారని గుర్తించింది. సెప్టెంబర్ 21,22,23తేదీల్లో ఢిల్లీలో శరత్ చంద్రారెడ్డిని ఈడి ప్రశ్నించింది.ఎ2 విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడైన పెనాక శరత్‌చంద్రారెడ్డి అరబిందో గ్రూపుతోపాటు మరో 12కంపెనీలకు డైరెక్టర్ ఉన్నారు.డిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఆధారాలు లభించిన ట్రైడెంట్ లైఫ్ సెన్సెస్ కంపెనీ డైరెక్టర్‌గా కూడా శరత్‌చంద్రారెడ్డి ఉన్నారు.డిల్లీ మద్యం కుంభకోణంలో ట్రైడెంట్ లైఫ్ సెన్సెస్ పేరును గతంలో సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో ఉంది. శరత్‌చంద్రారెడ్డికి చెందిన 3 బినామీ కంపెనీల ద్వారా సుమారు రూ.60కోట్లు ఇండోస్పిరిట్స్ కంపెనీకి తరలించారని కూడా ఈడి.. కోర్టుకు సమర్పించిన రిపోర్టులో పేర్కొంది.

శరత్‌చంద్రారెడ్డి అరెస్టుతో అరబిందో ఫార్మా షేర్లు స్టాక్‌మార్కెట్‌లో కుప్పకూలాయి. గురువారం నాడు ట్రేడింగ్ ముగిసే సమయానికి అరబిందో షేర్లు 11.56% నష్టాలతో రూ.478.80ల వద్ద క్లోజ్ అయ్యాయి.



## ఈడి అధికారులు వేధించారంటూ ట్రైడెంట్ మాజీ సిఈవో ఫిర్యాదు!

వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అధికారి రాంసింగ్‌పై ఎదురుకేసుపెట్టిన తరహాలోని లిక్కర్ కుంభకోణంలో పీకల్లోతున ఇరుక్కున జె-గ్యాంగ్ ఈడి అధికారులపై కూడా తప్పుడు కేసులు పెట్టేందుకు తెగబడింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడి అధికారులు తమను వేధించారంటూ ఈడీ డైరెక్టర్‌కు ట్రైడెంట్ కెంఫర్ మాజీ సీఈవో చందన్‌రెడ్డి లేఖ రాయడం సంచలనం సృష్టించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆత్మరక్షణ కోసం సిబిఐ, ఈడి అధికారులపై జె-గ్యాంగ్ ఎదురు కేసులు పెట్టడం ఆయాసంస్థల అధికారులను విస్మయానికి గురిచేస్తోంది. ట్రైడెంట్ సిఇఓ చందన ఈడి డైరక్టర్‌కు రాసిన లేఖ సారాంశం ఇలా ఉంది. "సెప్టెంబర్ 16న తనఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. ఈడీ ఆఫీస్‌కు తీసుకెళ్లి నన్ను గాయపరిచారు, లిక్కర్ సిండికేట్‌తో శరత్‌చంద్రారెడ్డికి సంబంధాలున్నాయని చెప్పమని వత్తిడితెచ్చారు,నన్నువేధించిన ఈడీ అధికారులపై చర్యలు తీసుకోవాలి" అని ట్రైడెంట్ కెంఫర్ మాజీ సిఇఓ చందన్‌రెడ్డి ఈడి డైరక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చందన్ రాసినలేఖ చూసిన వెంటనే సిబిఐ, ఈడి అధికారులకు వివేకానందరెడ్డి హత్యకేసులో జె-గ్యాంగ్ ఆడిన డ్రామా కళ్లముందు కన్పించింది. ఈతరహా ఫిర్యాదులు గతం లో ఎవరు చేశారు, చందన్ ఫిర్యాదు వెనుక ఎవరు ఉన్నా రన్న విషయం ఇప్పటికే సిబిఐ, ఈడి అధికారులకు తెలిసి పోయింది. ఈ కేసులో పెద్దగా ఇన్వెస్టిగేషన్ అవసరం లేకుండానే చందన్ లేఖ ద్వారా ఈడి అధికారులకు జె-గ్యాంగు మంచి క్లూ ఇచ్చినట్లయింది. మొత్తమ్మీద మరో 24గంటల్లో ప్రధాని మోడీ రాష్ట్రానికి రానున్న సమయంలో డిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్‌చంద్రారెడ్డి అరెస్టుకావడంతో ఆయనవెనకున్న ఎ1,ఎ2లకు వెన్నులో వణుకుపుడుతోంది. ఇక తప్పించుకోవడం సాధ్యం కాదన్న ఆందోళనలో తాడేపల్లి ప్యాలెస్‌లో వాతావరణం భయానకంగా మారినట్లు విశ్వసనీయవర్గాల భోగట్టా.

# ఎపి జె-ట్యాక్స్ సొమ్ము డిల్లీ లిక్కర్‌లో పెట్టుబడి!

## జె-బ్రాండ్ల పేరుతో మూడేళ్లలో రూ.20వేల కోట్ల దోపిడీ ● ఎ1, ఎ2ల చర్యలకు బలవుతున్న పారిశ్రామికవేత్తలు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

డిల్లీ మద్యం కుంభకోణంలో ఎ1,ఎ2ల పాత్ర ఉందన్న విషయం నేడు సాక్ష్యాధారాలతో సహా బట్టబయల్కైంది. ఆంధ్రప్రదేశ్‌లో జె-బ్రాండ్స్ లిక్కర్ ద్వారా అడ్డగోలుగా సంపాదించిన పాపపు సొమ్మును విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్‌రెడ్డి సోదరుడు శరత్‌చంద్రారెడ్డి ద్వారా ఎ1,ఎ2లు డిల్లీ లిక్కర్ వ్యాపారంలో పంప్ చేశారు. డిల్లీ మద్యం కుంభకోణానికి, ఏపీ పెద్దలకు సంబంధం ఉందని మొదటినుంచి తెలుగుదేశం పార్టీ చెబుతూనే ఉంది. ఈడి అధికారుల పూర్తిస్థాయి విచారణ తర్వాత త్వరలో మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయి. ఈడీ శరత్‌చంద్రారెడ్డిని అరెస్టు చేయడంతో తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదల్కైంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ద్వారా సుమారు 2లక్షల కోట్లకుపైగా దోచుకొన్న జె-ట్యాక్స్ సొమ్మును ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలకు సూట్ కేసు కంపెనీల ద్వారా తరలించి పెట్టుబడులుగా పెడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యతలేని మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ సామాన్యుల రక్తాన్ని తాగుతూ దాహం తీరక దేశరాజధాని ఢిల్లీపై బడ్డారు. ఈ కుంభకోణంలో ఎవరి వాటా ఎంతో త్వరలోనే తేలబోతోంది. తాడేపల్లి ప్యాలెస్ పునాదులు కదలబోతున్నాయి. మద్యం ముట్టుకుంటే షాక్ కొట్టేలా ప్రభుత్వం ధరలు పెంచామని చెప్పిన జగన్ రెడ్డికి ఇప్పుడు డిల్లీ మద్యం పేరు చెబితేనే ప్యాంటు తడిచిపోతోంది. ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్‌ను వైసీపీ బెవరేజ్ కార్పొరేషన్‌గా మార్చి వేలకోట్లు దండుకుంటున్నారు. దశలవారీ మద్యపాన నిషేధమని చెప్పి నాలుగేళ్లలో తమ బినామీ కంపెనీల ద్వారా చీప్ లిక్కర్ వ్యాపారాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి డిల్లీ దాకా విస్తరించారు. రూ.70 ఉండే క్వార్టర్ మద్యం బాటిల్‌ను రూ.150కి పెంచి నాలుగేళ్లలో ప్రజల నుంచి సుమారు 20వేల కోట్లు దోచుకున్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి బ్రాండ్లను ఆంధ్రప్రదేశ్‌లోనే విక్రయిస్తున్నారు. ప్రెసిడెంట్ మెడల్, సింహా, త్రీ హార్సెస్ అంటూ నాసిరకం బ్రాండ్లను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఏపీ ప్రభుత్వం మద్యం దుకాణాల్లో నగదు చెల్లింపులు మాత్రమే ఎందుకు పరిమితం చేశారో ఈ కుంభకోణం ద్వారా మరోసారి స్పష్టమైంది. ఇక్కడ ఊరూ పేరూ లేని తమ బినామీ కంపెనీలను తీసుకొచ్చి వేలకోట్ల మద్యం సరఫరా కాంట్రాక్టులను అప్పగించారు. గతంలో లిక్కర్ ఉత్పత్తి, సరఫరాలో ఎటువంటి అనుభవం లేని విజయసాయిరెడ్డి బినామీ కంపెనీ అదాన్ డిస్టిలరీకి రూ.1800 కోట్ల విలువైన మద్యం సరఫరా కాంట్రాక్టులు అప్పగించారు. 2019లో ఏర్పాటు చేసిన ఈ కంపెనీకి ఎటువంటి సొంత డిస్టలరీలు, మిషనరీ లేదు. ఆంధ్రప్రదేశ్‌లో విక్రయించే నాసిరకం మద్యంలో విష రసాయనాలున్నాయని, వీటిని తాగడం వల్ల చిన్న వయసులోనే కిడ్నీలు, లివర్ పాడైపోయి మృత్యువాత పడుతున్నారన్న విషయాన్ని సాక్ష్యాధారాలతో సహా తెలుగుదేశం పార్టీ బయటపెట్టింది. మద్యంలో విష రసాయనాలున్నాయని ల్యాబ్ నివేదికలు కూడా స్పష్టం చేశాయి. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే మద్యం మొత్తాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ప్రజల ప్రాణాలతో జె-గ్యాంగ్ చెలగాటమాడుతూ వందలాది మహిళలు మాంగల్యాలను మంటగలిపింది. మద్యం ఉత్పత్తి చేసే డిస్టిలరీలను కూడా బెదిరించి బలవంతంగా లాక్కున్నారు. 2019 జూన్ 1 నుంచి నేటి వరకు కొత్తగా 108కి పైగా మద్యం బ్రాండ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించడం వెనుక వందల కోట్లు చేతులు మారాయి. బార్లకు నూతన లైసెన్స్‌లు ఇచ్చినప్పుడు కూడా పెద్ద ఎత్తున జె-ట్యాక్స్ వసూలు చేశారు. మద్యం అమ్మకాలను పెంపొందించుకునేందుకు ఊరూరా బెల్టు షాపులు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని గతంలో సాగించిన దోపిడీపర్వంలో మాదిరిగానే ఇప్పుడు కూడా జగన్ రెడ్డి ధన దాహానికి పలువురు పారిశ్రామికవేత్తలు బలైపోతున్నారు. సమాజంలో గౌరవప్రదమైన జీవనం కొనసాగిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామికవేత్తలు నేరస్తులుగా మారి కోర్టుబోనులో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. తాజాగా అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డి ఉదంతమే ఇందుకు నిదర్శనం. గతంలో ఇండియా సిమెంట్స్ అధినేత శ్రీనివాస్‌ను కూడా జగన్ కేసుల్లో ఇరుక్కుని కోర్టు చుట్టూ తిరిగారు. నిమ్మగడ్డ ప్రసాద్ కూడా జగన్ ధనదాహానికి బలయ్యారు. వేలాదిమందికి ఉపాధి కల్పించిన సత్యం కంప్యూటర్స్ అధినేత రామలింగ రాజు కూడా జైలుపాలయ్యారు. ఇప్పుడు అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి జైలుపాలయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు

# పన్నులు కట్టకపోతే పథకాలు నిలిపేస్తామని బ్లాక్ మెయిలా?

### టిడిపి యువనేత లోకేష్ మండిపాటు

మంగళగిరి (చైతన్యరథం), నవంబర్ 10: దేశంలో ఎక్కడా లేనివిధంగా చెత్తపై పన్ను వేస్తున్న చెత్త ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. చెత్త పన్ను పేరుతో ప్రజల్ని వేధించడం దుర్మార్గం. చెత్త పన్ను కట్టకపోతే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తాం, నీటి కనెక్షన్ కట్ చేస్తామని బ్లాక్ మెయిల్ చెయ్యడం అన్యాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి పట్టణం ప్రకాష్ నగర్ లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. పన్నుల భారంతో సామాన్యులు బతకలేని పరిస్థితి తెచ్చారు. కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి ఎడమ చేత్తో వంద రూపాయిలు కొట్టేస్తున్న దొంగ ప్రభుత్వం రాజ్యమేలుతోంది. నిత్యావసర సరుకుల ధరలు



ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజల్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే మద్యపాన నిషేదం అన్న జగన్ రెడ్డి ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. జే బ్రాండ్స్ తో జగన్ మహిళల మెడలో పుస్తెలు తెంపుతున్నారని దుయ్యబట్టారు. మంగళగిరి నియోజకవర్గంలో సమస్యలు గాలికొదిలి ఎమ్మెల్యే ఇళ్లు కూల్చే పనిలో బిజీగా ఉన్నారని లోకేష్ పేర్కొన్నారు.

### సమస్యలను ఏకరువుపెట్టిన మహిళలు

లోకేష్ పర్యటన సందర్భంగా పలువురు మహిళలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కార్పొరేషన్ వాటర్ అర్ధరాత్రి పూట ఇస్తున్నారు.. ఆ సమయంలో నీళ్లు పట్టుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని చెప్పి ఎమ్మెల్యే ఆర్కే మోసం చేసారని ఆవేదన వ్యక్తంచేశారు. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు సమస్యల గురించి ఎన్ని సార్లు వేడుకున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోయారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అర్ధరాత్రి నీళ్లు ఇవ్వడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పైగా కలుషితమైన నీరు వస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మేము గెలిచిన ఏడాదిలోనే ఇళ్ళ పట్టాలు అందిస్తాం. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

# మంగళగిరి ప్రజల ఆత్మీయనేస్తం లోకేష్































# ప్రజాకవి యోగి వేమనకు తీరని అవమానం

- చెప్పు తినెడి కుక్క చెరుకు తీపెరుగునా?
- కూల్చివేతలు ప్రజావేదిక నుంచే మొదలు
- జగన్ రెడ్డి పతనానికి నాంది
- టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



అమరావతి, నవంబరు 10(చైతన్యరథం): కడప యోగివేమన యూనివర్శిటీలో వేమన విగ్రహాన్ని తొలగించి ఆయనను అవమానపరిచారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... జగన్‌రెడ్డి విధ్వంసక పాలన ప్రజావేదిక కూలగొట్టడంతో మొదలై అనేక కొత్త పుంతలు త్రొక్కుతూ పరాకాష్టకు చేరింది. నిన్న వై.ఎస్.ఆర్. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయంలోని ప్రజాకవి వేమన విగ్రహాన్ని తొలగించి తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ప్రతిష్ఠించుకునే స్థాయికి దిగజారాడు జగన్‌రెడ్డి. దీని ద్వారా జగన్‌రెడ్డి ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నాడు? ప్రజాకవి వేమన కంటే వై.ఎస్.ఆర్ గొప్పవాడా? వేమన తన జీవితం మొత్తం ప్రజలలో తిరుగుతూ మూఢనమ్మకాలపై, విలువలపై, కుల వివక్షతలపై చైతన్యం తీసుకొచ్చిన గొప్ప కవి. చిన్న, చిన్న మాటలతో సామాన్య ప్రజల భాషలో తన రచలనతో సమాజాన్ని ఉత్తేజం చేసినవాడు. వేమన తెలుగుజాతికి మంచి సాహిత్యాన్ని అందించిన రత్నం. చారిత్రక పురుషుడు వేమనను తెలుగుదేశం పార్టీ గౌరవించి నాడు ఎన్టీఆర్ ట్యాంక్ బండ్‌పై వేమన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. తెలుగుజాతి కీర్తిప్రతిష్ఠలు ఇనుమడింపచేసేలా తెలుగుదేశంపార్టీ చేస్తే, నేడు తెలుగువారి కీర్తిప్రతిష్ఠలు దెబ్బతీసేలా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడు. విశ్వదాభి రామ వినురవేమ అనే పదాలు జగన్‌రెడ్డికి తప్ప రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి ఆదర్శమయ్యాయి. అందుకే యోగివేమన విశ్వవిద్యాలయంలోని వేమన విగ్రహాన్ని తొలగించాడు.

## జగన్ రెడ్డి పతనానికి నాంది

తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిన మహాపురుషుడు అన్న ఎన్టీఆర్ పేరును యూనివర్శిటీ నుంచి తొలగించారు. పేదవారికి సంక్షేమాన్ని పరిచయం చేసిన నాయకుడు ఎన్టీఆర్. 1983 లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని అన్ని మెడికల్ కాలేజీలను యూనివర్శిటి పరిధి కిందకు తెచ్చి వైద్య సంస్కరణలు తెచ్చారు ఎన్టీఆర్. తర్వాత వచ్చిన చంద్రబాబు నాయుడు భవన నిర్మాణాలు చేసి దానికి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా నామకరణం చేశారు. ఇందులో ఏమాత్రం భాగస్వామ్యం లేనటువంటి రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టడం జగన్‌రెడ్డి పతనానికి నాంది. ఎన్టీఆర్ యూనివర్శిటీ పేరు పెట్టే నాటికి జగన్‌రెడ్డికి ఓనమాలు కూడా వచ్చి ఉండవు. తెలుగు జాతి యుగపురుషుల పేర్లు మార్చి తన అయ్య రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టుకోవడంతో జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే ఇక్కడ మహాపురుషులైన గురజాడ, శ్రీశ్రీ, వీరబ్రహ్మేంద్ర స్వామి లాంటి వారి విగ్రహాలు కూడా కనిపించవని ప్రజలు అనుకుంటున్నారు. ఒక్క వై.ఎస్.ఆర్ విగ్రహాలు తప్ప రాష్ట్రంలో మరి ఇతరుల విగ్రహాలు కనిపించవు. విజ్ఞులైన ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామలాలపై ఆలోచన చేయాలి. జగన్‌రెడ్డి పిచ్చి చేష్టలకు చరమగీతం పాడాలి. భవిష్యత్తులో గ్రామ దేవతల విగ్రహాలను కూడా తీసేసి తన తండ్రి విగ్రహాలను పెట్టుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మహనీయులు, మేధావులంటే జగన్‌కు లెక్కలేదు. విగ్రహాన్ని తొలగించిన విషయంలో, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చిన విషయంలో గవర్నర్ కలుగజేసుకోవాలి.

## చెప్పు తినెడి కుక్క చెరుకు తీపెరుగునా?

"అల్పబుద్ధివానికధికారమిచ్చిన దొడ్డవారినెల్ల తొలగగొట్టు చెప్పుదినెడు కుక్క చెరకు తీపెరుగునా" అని వేమన ఎప్పుడో చెప్పారు. జగన్ లాంటివారు అధికారం ఓలోకి వస్తారని ఊహించే వేమన ముందుగానే తమ రచనల్లో పేర్కొన్నారా అనిపిస్తుంది. జగన్ అనేక విధ్వంసకర పనులకు పూనుకుంటున్నాడు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీని వైఎస్ఆర్ హెల్త్ యూనివర్శిటీగా మార్చినా గవర్నర్ స్పందించలేదు. ఆంధ్రా యూనివర్శిటీ ప్రశ్నాపత్రంలో వైసీపీ విధానాలపై ప్రశ్న రావడం దారుణం. చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి వుంది. ప్రతిపక్ష నాయకుడు. అలాంటి ఆయనపై నందిగామలో రాళ్ళు విసిరారు. ఇది మంచి పరిణామం కాదు. ఇటువంటి అరాచకత్వం, విధ్వంసానికి కళ్లెం వేయాల్సిన అవసరముందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.

# పేద విద్యార్థులకు అండగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు

- ఎన్టీఆర్ 'గెస్ట్' పరీక్షను సద్వినియోగం చేసుకోండి
- విద్యర్థులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపులి
- బ్రోచర్ ను విడుదల చేసిన పరిటాల సునీత



అనంతపురం (చైతన్యరథం), నవంబర్ 10: పేద విద్యార్థులకు ఆర్థికంగా సాయంఅందిస్తూ.. వారి విద్యకు ఎన్టీఆర్ విద్యా సంస్థలు అండగా నిలుస్తున్నాయని మాజీమంత్రి పరిటాల సునీత అన్నారు.ఎన్టీఆర్ విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బాలికల విద్యా ఉపకార వేతనాల పరీక్ష(జీఈఎస్టి)ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. డిసెంబరు 4న జరిగే పరీక్షకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈపరీక్షలో అర్హత సాధించిన మొదటి 25మంది బాలికలకు ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా ఉప కారవేతనం అందజేయనున్నట్లు తెలిపారు. మొదటి 10ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.5వేలు, తర్వాత 15 ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు రూ.3వేలు చొప్పున ఇంటర్ పూర్తిచేసే వరకు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి చదువుతున్న బాలికలంతా వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న బాలికలు ఎన్టీఆర్ వెబ్‌సైట్‌లో ఈనెల 11నుంచి 30 వరకు పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విద్యాసంస్థల నుంచి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు సుధాకర్, రవి పాల్గొన్నారు.

# మద్యం మాఫియాకు కేరాఫ్ అడ్రెస్ వైసీపీ ప్రభుత్వం

- ఒక్కొక్కరినీ బయటకు లాగుతున్న సీబీఐ, ఈడీ
- చిరుద్యోగి పేరుతో షెల్ కంపెనీలు
- టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



అమరావతి, నవంబరు 10(చైతన్యరథం): మద్యం మాఫియాకు కేరాఫ్అడ్రెస్గా వైసీపీ ప్రభుత్వం మారిందని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. మీడియాకు గురువారం ఆయనఒక వీడియో విడుదల చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మద్యం మాఫియాను కొన సాగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్రెడ్డి ఆదేశాలతోనే మద్యం మాఫియా నడుస్తోందని తెలిపారు. దీనిపై పలుమార్లు వివిధసంస్థలకు టీడీపీ ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదని చెప్పారు. మద్యం నిషేధం అంటూ 2019లో మోసకారి హామీఇచ్చి ఓట్లు దండుకుని జగన్రెడ్డి అధికారంలోకి వచ్చారన్నా రు. మద్యం కొత్తపాలసీ పేరుతో వైసీపీ ప్రభుత్వం గత మూడున్నరేళ్లలో రూ.77వేల కోట్ల మద్యం వ్యాపారం చేసినట్లు వివరించారు. ఏపీబీసీఎల్ అధికారిక వెబ్ సైట్ నుంచి తీసుకున్న సమాచారం ప్రకారం గత మూడేళ్లలో రూ.70,230 కోట్ల మద్యం వ్యాపారం జరిగిందన్నారు. 8,60,00,045 విస్కీ కేసులు, 3,53,55,433 బీర్ కేసులు అమ్ముడుపోయాయని వివరించారు. విజయసాయిరెడ్డి, జగన్రెడ్డి కనుసన్నల్లోనే రాష్ట్రంలో మద్యం వ్యాపారం జరుగుతోందని చెప్పారు. వారికి సంబంధించిన కంపెనీల కల్తీ బ్రాండులను అమ్ముతూ ప్రజలప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ధ్వజమెత్తారు. వేలాది మంది కల్తీ మద్యానికి ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఏపీలో కల్తీ మద్యం వ్యాపారంపై ఈడీ, సీబీఐ పూర్తిస్థాయి విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. మద్యం వ్యాపారం వెనుక ఉన్న సూత్రధారులు, పాత్రదారులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని కోరారు. ఢిల్లీ మద్యం మాఫియాలో కీలక పాత్రదారిగా ఉన్న శరత్చంద్రారెడ్డి విజయసాయిరెడ్డి అల్లుడి సోదరుడేనని చెప్పారు. అరబిందో కెమ్ ఫార్మా, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్కు సీఎఫ్ఓగా ఉన్న శ్రీనివాస్ కాశిచాయానుల అదాన్ డిస్టిలరీస్ పేరుతో ఏపీలో మద్యం వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు.

### చిరుద్యోగి పేరుతో షెల్ కంపెనీలు

శరత్ చంద్రారెడ్డి దగ్గర పనిచేసే చిరుద్యోగుల పేరుతో షెల్ కంపెనీలు నడుపుతున్నారన్నారు. శ్రీనివాస్ కాశిచాయానులకు వేలకోట్ల వ్యాపారం చేసే స్తోమత లేదని చెప్పారు.దీని వెనుక ప్రభుత్వ పెద్దలున్నారనే విషయం తేటతెల్లమవుతోందన్నారు. ప్రభుత్వం అమ్మే మద్యం అంతా అదాన్ డిస్టిలరీస్ నుండే తయారై వస్తోందని తెలిపారు. ప్రతినెల సుమారు రూ.600 కోట్లు మద్యంపై ప్రజల నుంచి పీల్చుకుతిం టున్నారని దుయ్యబట్టారు.ఈమూడున్నరేళ్లలో రూ.24 వేల కోట్లు కల్తీ మద్యం వ్యాపారంతో వైసీపీ ప్రభుత్వం దండుకుందని చెప్పారు. దీనికి సంబంధించిన పూర్తి స్థాయి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారులు, పారిశ్రామికవేత్తలను సొంతప్రయోజనాల కోసంవాడుకుని,చివరకువాళ్లను జైలుపాలు చేశారనిగుర్తు చేశారు. వారిలో ఇండియా సిమెంట్స్ అధినేత శ్రీనివాసన్, సత్యం రామలింగరాజు, నిమ్మగడ్డ ప్రసాద్ జగన్రెడ్డి ధనదాహానికి బలయ్యారని వివరించారు. జగన్రెడ్డి నేడు క్విడ్ప్రోకో-2ను సిద్ధంచేశారన్నారు.దీనిలో ప్రధానఅస్త్రం మద్యంఅని, దీనిలో ఇప్పటికే రూ.24వేల కోట్లు దోచుకున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వాన్ని నమ్ముకున్న అధికారులు, పారిశ్రామిక వేత్తలతో తప్పులు చేయించి క్విడ్ ప్రో కో-2కు తెరలేపడానికి, వాళ్లను జైలుకు పంపడానికి వైసీపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ, సీబీఐ విచారణ చేసి దోషులను పట్టుకుంటున్నట్లు, ఏపీలో గత 40నెలలుగా జరుగుతున్న కుంభ కోణాలపైనా ఈడీ,సీబీఐ దర్యా ప్తులు నిర్వహించాలని కోరారు. దోషులను అరెస్టు చేయాలని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# ఢిల్లీలిక్కర్ స్కామ్ వెనుక జగన్రెడ్డి!

**ఆర్ఎస్ఎస్ పత్రిక స్వరాజ్యలో కథనం**

**వేగంగా మారుతున్న పరిణామాలు**

**తాడేపల్లి ప్యాలెస్ లో ముచ్చెమటలు**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

ఢిల్లీ లిక్కర్ స్కామ్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. గురువారం ఉదయం ఢిల్లీ ఈడి అధికారులు అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డిని అరెస్టు చేసిన తర్వాత ఈ వ్యవహారం జాతీయ మీడియాలో కథలుకథలుగా రావడంతో తాడేపల్లి ప్యాలెస్ లో అలజడి మొదలైంది. మరో 24గంటల్లో రాష్ట్రానికి రానున్న ప్రధాని మోదీకి మొఖం ఎలా చూపించాలో తెలియక ఎ1, ఎ2లు తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు భోగట్టా. ఇదిలా వుండగ ఆరెస్సెస్ పత్రికలో స్వరాజ్యలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెనుక ముఖ్యమంత్రి జగన్రెడ్డి పాత్ర ఉందంటూ గురువారం కథనం ప్రచురితం కావడంతో వైకాపా వర్గాల్లో అలజడి మొదలైంది. లిక్కర్ కేసు కాస్తా పిఎంఎల్ఎ కేసుగా నమోదైంది. అరబిందో శరత్ చంద్రా రెడ్డిని వారం రోజుల ఇడి కస్టడీకి స్పెషల్ జడ్జి అనుమతిచ్చారు. గత రెండు రోజులుగా తప్పుడు ఆరోపణలతో ఎ2 విశాఖలో చేస్తున్న హడావిడి చూసినపుడు చాలామందికి గజదొంగ ఏదో డైవర్షన్ పాలి



≡ #SWARAJYA Subscribe

Our View | Headlines | Magazine

POLITICS

**Delhi Liquor Scam: ED Arrests Sarath Reddy Of Aurobindo Pharma With Links To Andhra CM**

by Swarajya Staff - Nov 10, 2022 12:12 PM +05:30 IST



టిక్స్కు తెరలేపినట్లు సూచాయగా తెలిసింది గానీ, ఢిల్లీ లిక్కర్స్కామ్ అని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్ఎస్ఎస్ పత్రిక స్వరాజ్య తాటికాయంత హెడ్డింగ్ పెట్టి ఇడి అరెస్ట్ చేసిన అరబిందో డైరక్టర్ శరత్ చంద్రారెడ్డికి, ఆంధ్రా సీఎంతో లింకు ఉందంటూ కథనం ప్రచురించింది. విజయసాయి రెడ్డి, సీఎం జగన్ కు లింకులు వున్నాయని విపులంగా వ్రాసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ పై ప్రముఖ జాతీయ మీడియా న్యూస్ 18లో కూడా ప్రత్యేక కథనం ప్రసారమైంది. అరబిందో %డ% ట్రైడెంట్ అడ్రెస్సులు వున్న బిల్డింగ్ అడ్రెస్ లే ఆదాన్ డిస్టలరీలకు వుండడం ఇంతకు ముందు గతంలో టిడిపి ఆధారాలతో సహా చెప్పినా ఏ కారణం చేతో దర్యాప్తు సంస్థలు అప్పట్లో దృష్టి సారించలేదు. ఇదిలావుండగా హైదరాబాదులో ఈడీ అధికారులు తనను కొట్టి నిర్బంధించి స్టేట్మెంట్ రికార్డ్ చేశారని, తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని తాను ఆసుపత్రి పాలయ్యానని ఢిల్లీలోని ఈడి అధికారులకు ట్రైడెంట్ సిఇఓ చందన్ రెడ్డి ఫిర్యాదు చేయడమే ఈ కేసులో కొత్తమలుపు. శరత్ చంద్రారెడ్డి వద్ద తాను కేవలం ఉద్యోగిని మాత్రమేనని చందన్ రెడ్డి పేర్కొన్నారు. చందన్ రెడ్డి ఫిర్యాదు మేరకు గాంధీ ఆసుపత్రిలో మెడికో లీగల్ కేసు నమోదు చేయించి, ఈడి అధికారులపై స్థానిక పోలీస్ స్టేషన్ లోనూ ఫిర్యాదు చేయటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. గత నెల 16వ తేదీన తన ఇంటికి ఈడీ అధికారులు వచ్చారని కొన్ని సోదాలు చేసిన తర్వాత తనను బషీర్బాగ్లోని ఈడీ కార్యాలయానికి రమ్మని నోటీసు ఇచ్చారని అక్కడ తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగం చేశారని చందన్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారం చూస్తే గతంలో సిబిఐ అధికారి రాంసింగ్ పై నమోదైన ఎదురుకేసు గుర్తుకువస్తోంది.

# శరత్ చంద్రారెడ్డి అరెస్టు తర్వాత వైసీపీ నేతలు ఏం చెబుతారు?

- సుప్రీం కోర్టు చివాట్లు పెట్టినా సిగ్గురాలేదు
- ఇది దేవుడి ప్రభుత్వం కాదు.. సైతాన్ ప్రభుత్వం
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ



అమరావతి, నవంబరు 10: ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో జగన్‌రెడ్డి రైట్ హ్యాండ్ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడి అన్న శరత్ చంద్రారెడ్డిని ఈడీ అరెస్ట్ చేయడంపై వైసీపీ నేతలు ఏం సమాధానం చెప్తారని తెలుగు దేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచు మర్తి అనురాధ ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడారు. ఆమె మాటలు యథాత థంగా... ఉత్తరాంధ్రలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్న విజయసాయిరెడ్డి దగ్గరి బంధువైన శరత్ చంద్రారెడ్డి అరబిందో ఫార్మా ఎండీగా ఉన్నారు. మద్య పాన నిషేదంపై గొప్పలు చెప్పే జగన్‌రెడ్డి ఈ అరెస్ట్ వ్యవ హారంపై ప్రజలకు, ప్రతిపక్షాలకు సమాధానం చెప్పాలి. ఎన్నికల ప్రచా రంలో అంచెలంచెలుగా మద్యపాన నిషేధం చెస్తాన ని మాయమాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక అంచెలంచెలుగా మద్యం మాఫియాను పెంచి పోషించారు. మూడున్నరేళ్లుగా శాండ్, మైన్, వైన్, ఇసుక, మద్యం, బియ్యం, అంబులెన్స్ మాఫియాలు నడిపిన జగన్‌రెడ్డి వైద్య రంగం, ప్రజా రోగ్యం గురించి మాట్లాడటం సిగ్గుచేటు. జగన్‌రెడ్డి మద్యం మాఫియాకు మహిళల మాంగల్యాలు తాకట్టు పెట్టారు.

కల్తీ మద్యంతో వేలాదిమంది ప్రాణాలను బలిగొన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాల నలో వైద్య రంగాన్ని భ్రష్టుపట్టించారు. చంద్రబాబు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఈ-ఐ కేంద్రాల పథకాన్ని కంటి వెలుగుపథకంగా పేరు మార్చి ప్రజలను మో సం చేస్తున్నారు.నాడు లక్షలాది మందికి చంద్రబాబు కంటి చికి త్సలు చేయించి కళ్లజోళ్లు అందిస్తే మీరు చేసిందేంటి? కళ్ల జోళ్లు ఇవ్వడంలేదంటూ రాయల సీమలో వృద్ధులు రోడ్డెక్కారంటే కంటి వెలుగు ఎలా అమలవుతోందో అర్థం చేసుకోవచ్చు. కంటి చికిత్స లు చేసిన ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోంది వాస్తవం కాదా జగన్‌రెడ్డీ?

కొవిడ్ సమయంలో రోగులకు భోజనం సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించని జగన్ రెడ్డి ప్రజారోగ్యం కాపాడతారా? అంతటి విపత్తులోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భోజనాలు అంది స్తే బిల్లులు బకాయిలు పెట్టి కాంట్రాక్టర్లను ఏడిపిస్తున్నారు.

చివరకు కొవిడ్ మరణాలపైనా తప్పుడు లెక్కలు చెప్పి కోట్లు స్వాహా చేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిది. కరోనాతో 14,733మంది చనిపోయారని లెక్కలు చెప్పి 47,228మందికి నష్టపరిహారం చెల్లిం చామని కేంద్రానికి లేఖ రాయడం జగన్‌రెడ్డి రాజకీయ దిగ జారుడుతనానికి నిదర్శనం. కరోనా మరణాలపై బహి రంగ చర్చకు వచ్చే దమ్ముందా జగన్‌రెడ్డికి.

## వైద్యఆరోగ్యశాఖలో బదిలీల అవకతవకలు

వైద్యఆరోగ్యశాఖలో బదిలీల వ్యవహారంలో అవక తవకలపై వైద్యఆరోగ్యశాఖమంత్రి మాట్లాడ గలరా? కరోనా మరణాలు, మలేరియా, డెంగ్యూ మరణాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా మీకు. ప్రశ్నించిన డాక్టర్ అనితారాణి, డాక్టర్ సుధా కర్ సహా ఎంతో మందిని మానసికంగా వేధిం చారు. డాక్టర్ సుధాకర్ చావుకు కారణమయ్యారు. టీడీపీ హయాంలో కోడెల శివప్రసాద్, నాగం జనార్ధన్‌రెడ్డి, కామినేని శ్రీనివాస్ వంటి వారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రులుగా పనిచేసి ఆదర్శంగా నిలి చారు. జగన్‌రెడ్డిది దేవుడి ప్రభుత్వం కాదు. సైతాన్ ప్రభుత్వం. మాట్లాడితే చాలు.. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు వస్తాయంటున్నా రు. 175లో 7 వస్తాయో 5 వస్తాయో తేల్చుకోండి. ఇప్పటికైనా నిజాలు మాట్లా డండని పంచుమర్తి అనురాధ హితవు పలికారు.

# సుప్రీం కోర్టు చివాట్లు పెట్టినా సిగ్గురాలేదు

గతంలో కరోనా మృతుల కుటుంబాలకు చెల్లించా ల్సిన రూ.1100 కోట్ల నిధులను రాష్ట్ర విపత్తు నిర్వ హణ నిధి నుంచి పీడీ ఖాతాలకు మళ్లించడంపై సుప్రీంకోర్టు చివాట్లు పెట్టినా వైసీపీ ప్రభుత్వానికి సిగ్గు రాలేదు. కరోనా ఫోర్త్ వేవ్ పరిస్థితి ఏంటనే ముందు ఆలోచన కూడా లేకుండా నిధులు పక్కదారి పట్టిం చేశారు. తన ధనదాహం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకు సైతం జగన్మోహన్‌రెడ్డి వెనకాడ టం లేదు. ప్రభుత్వాస్పత్రులను అత్యాచార కేంద్రాలు గా మార్చిన జగన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవం తెస్తా డా? చంద్రబాబు పాలనా సామర్థ్యం, ముందు చూపు కు మెడ్‌టెక్ జోన్, జెనోమ్ వ్యాలీ నిదర్శనం. హైదరా బాద్ లాంటి కర్ఫ్యూ సిటీని కరోనా వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదే. నిత్యం పేదలకు మెరుగైన వైద్యం అందించాలని తపించిన చంద్రబాబుకు కొవిడ్ మృతుల కుటుంబాలకు చెల్లిం చాల్సిన నిధులనూ కొట్టేసిన జగన్‌రెడ్డికీ పోలికా? ఫోన్ చేయగానే కుయ్‌కుయ్ మంటూ వస్తాయన్న అం బులెన్స్‌ల జాడ లేక బిడ్డల శవాలను భుజాలపై వేసు కెళుతున్న ఘటనలు జగన్‌రెడ్డికి కనిపించడంలేదా?

గత టీడీపీ హయాంలో కడుపులో ఉన్న బిడ్డ మొదలుకుని భౌతిక కాయాన్ని స్మశానానికి తీసుకెళ్ల డం వరకూ మనిషి అన్ని దశల్లోనూ సంక్షేమం అమ లు చేస్తే జగన్‌రెడ్డి రాజకీయ కక్షతో అనేక పథకాలను నీరుగార్చాడు. ఎన్టీఆర్ బేబీకిట్లు, తల్లీబిడ్డా ఎక్స్ ప్రెస్, మహా ప్రస్థానం పథకాలను నిర్వీర్యం చేశాడు. టీడీపీ హయాంలో గ్రామీణ ప్రజలకు అండగా నిలిచిన పీహెచ్ సీలు, సీహెచ్ సీలను నిరుపయోగం మార్చే శారు. నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పారాసిట్మా ల్ కూడా దొరకని దుస్థితి ఏర్పడింది. ఇందుకు జగన్ రెడ్డి పాలనా వైఫల్యం, నిర్లక్ష్యమే కారణం. తెలుగు వారికి ఒక హెల్త్ యూనివర్సిటీ ఉండాలనే లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ తీసుకొస్తే దానిపైనా జగన్‌రెడ్డి కక్ష కట్టాడు. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడం జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శ నం. మహనీయుల గొప్పతనం తెలియని మూర్ఖుడు జగన్‌రెడ్డి. మూడున్నరేళ్లుగా మెడికల్‌కాలేజీల పేరుతో జగన్‌రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపిస్తూనే ఉన్నారు. రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలు ఉన్నాయో తెలియ ని జగన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలు కడతారా? నాడు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కోటీ 30లక్షల మందికి వైద్యం అందిస్తే నేడు ఆరోగ్యశ్రీని అవినీతిమయం చేశారు. పేదలకు ఉచితవైద్యం దూరం చేశారు. మెడి కల్ కాలేజీల నిర్మాణానికి ఆరోగ్యశ్రీ నిధుల మళ్లిం చారు. టీడీపీ హయాంలో పేదలకు అండగా నిలిచిన సీఎంఆర్‌ఎఫ్‌ను ఐసీయూలోకి నెట్టేశారు. చంద్రబుబ సీఎమ్ ఆర్ఎఫ్ కింద రూ.1500కోట్లకు పైగా నిధు లు వెచ్చించి పేదలకు అండగానిలిచారు. అది మేము కాలర్ ఎగరేసుకుని చెప్పగలం. మీరు చెప్పగలరా? ఏపీ వైద్య విధానం దేశానికే ఆదర్శమని మంత్రి విడ దల రజనీ మాట్లాడటం సిగ్గేచేటు. 8వేల ఎకరాల అసైన్డ్ భూములు బీసీల నుంచి లాక్కున్నారు. అమరా వతిలో ఎస్సీ, ఎస్టీ భూమలు బలవంతగా తీసుకున్నా రు. విడదల రజనీకి మనస్సాక్షి ఉంటే నోటికొచ్చినట్లు మాట్లాడరు. అసలు చంద్రబాబు పేరెత్తే అర్హతే వైసీపీ నేతలకు లేదు.

నాడు చంద్రబాబు ఎయిమ్స్‌కు 197 ఎకరాల భూమి ఇవ్వడమే కాకుండా కేంద్రంతో మాట్లాడి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు.జగన్‌రెడ్డి మాత్రం కక్షపూరితంగా ఎయిమ్స్‌కు రహదారి వేయకుండా, గుక్కెడు నీళ్లు ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నా రు. ఇంతటి దుర్మార్గపు పనులు చేస్తున్న జగన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తాడనడం హాస్యాస్ప దం. చంద్రబాబు స్థానంలో జగన్‌రెడ్డి ఉండి ఉంటే ఎయిమ్స్‌కు 9 సెంట్ల భూమి అయినా ఇస్తాడా? విడ దల రజనీ ఏం మాట్లాడుతోందో ఆమెకు కూడా అర్థం కావడంలేదు.

# తెలంగాణా గడ్డపై
# టిడిపికి గత వైభవం

## తెలంగాణం
### తెలంగాణ తెలుగు దేశం పార్టీ

- తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నెముక!
- తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుప్రజల గుండెల్లో టిడిపి
- ఆర్థిక అసమానతల తొలగించడమే తెలుగుదేశం లక్ష్యం
- కాసాని ప్రమాణ స్వీకారోత్సవ సభలో చంద్రబాబునాయుడు
- అంగరంగ వైభవంగా జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకారం



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)

ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే రాబోయేరోజుల్లో తెలంగాణా గడ్డపై తెలుగుదేశం పార్టీకి గతవైభవం రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టి.టిడిపి అధ్యక్షుడిగా కొత్తగా నియమితులైన కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకారోత్సవం గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎన్టీఆర్ భవన్ లో అంగరంగ వైభవంగా సాగింది. తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షునిగా కాసాని జ్ఞానేశ్వర్ తో తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీకి బడుగు, బలహీనవర్గాలే వెన్నెముక...ఏపిలో, తెలంగాణలో అధ్యక్షులుగా బీసి నాయకులే ఉండటమే అందుకు నిదర్శనమని అన్నారు. తెలంగాణాలో కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో పార్టీ అభివృద్ధి చెందగలదన్న నమ్మకంతోనే ఆయనను టి.టిడిపి అధ్యక్షుడిగా నియమించామని తెలిపారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా పనిచేసిన బక్కని నర్సింహులు పార్టీని సమర్థవంతంగా నడిపించారని కొనియాడారు.

### తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగుదేశం!

తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం అని చంద్రబాబునాయుడు అన్నారు. తెలుగు జాతి గుండెచప్పుడు అన్న ఎన్టీఆర్ చేతుల మీదుగా తెలుగుదేశంపార్టీ పుట్టింది తెలంగాణా గడ్డపైనే... రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై టీడీపీ గత వైభవం సంతరించుకునేందుకు ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం, ఈ లక్ష్యసాధన కోసం కృషిచేస్తామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో టిడిపిదే కీలకపాత్ర, దేశ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన పార్టీ తెలుగుదేశమని అన్నారు. తెలంగాణలో ప్రతిష్టాత్మక ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ నాందిపలికారు, హైదరాబాద్‌లో టెక్నాలజీ అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన కృషే కారణమని అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని స్పష్టం చేశారు. ఏపిలో జగన్‌రెడ్డి విధ్వంసక పాలనతో అక్కడి ప్రజలు తెలుగుదేశం పార్టీని కోరుకుంటున్నారు... అందువల్లే అక్కడ ఫోకస్ చేస్తున్నాం...ఇక్కడ ఎక్కువ సమయం కేటాయించకపోవడం పార్టీపై అభిమానం లేక కాదన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ నేను సీఎంగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పని చేశారు, నీతి, నిజాయితీగా పదవికి న్యాయం చేసిన వ్యక్తి కాసాని, ఏ పదవిలో ఉన్నా పదవికే వన్నె తెచ్చే వ్యక్తి కాసాని అని కొనియాడారు. తెలంగాణాలో చాలా మంది నేతలకు టీడీపీ రాజకీయ భవిష్యత్తు ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ఇప్పుడు ఏపి కంటే అభివృద్ధిలో ముందంజలో ఉందంటే టీడీపీ హయాంలో చేసిన నిర్మాణాత్మక కృషే కారణమని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

### మనవల్లే హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతి

ఐటితోనే యువతకు భవిత అని ముందే గ్రహించి తెలంగాణలో వందలాది ఇంజనీరింగ్ కళాశాలు నెలకొల్పి, సైబరాబాద్‌ను, హైటెక్ సిటీని అభివృద్ధి చేశాం, ఐటిలో ఆరోజు మనం నాటిన మొక్క ఈరోజు మహా వృక్షంగా ఎదిగింది. ఆరంకెల జీతాలతో లక్షలాది యువత గొప్ప ఐటి నిపుణులుగా పనిచేస్తున్నారంటే ఆనాడు జరిగిన అభివృద్దే కారణం. ట్రిపుల్ ఐటి, ఉర్దూ యూనివర్శిటీ, నల్సార్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఇక్కడ నెలకొల్పాం. 25 ఇంజనీరింగ్ కాలేజీలను 250కు పెంచాం. ప్రతి కిమీకు ఒక పాఠశాల, ప్రతి 3కిమీ ఒక హైస్కూల్, మండలానికో జూనియర్ కళాశాల, డివిజన్‌కో ఇంజనీరింగ్ కాలేజి, జిల్లాకొక మెడికల్ కాలేజి, అన్నింటినీ ఒక విజన్ ప్రకారం చేశాం. రూరల్‌లో స్కూళ్లను నెలకొల్పి విద్యా రంగాన్ని గణనీయంగా అభివృద్ధి చేశాం. కరోనా వ్యాక్సిన్ తయారీ నగరంగా హైదరాబాద్ రూపొందిందంటే ఆనాడు అభివృద్ధి చేసిన జినోమ్ వల్లే సాధ్యమైంది. జినోమ్ వ్యాలీలో నెలకొల్పిన భారత్ బయోటెక్ కరోనా వ్యాక్సిన్ తయారీకి వేదికైంది. దేశంలో ఈరోజు తెలంగాణ నెంబర్‌వన్ కాగలిగిందంటే దానికి పునాది వేసింది టిడిపినే. తాను చేసిన అభివృద్ధిని తర్వాత

### సంస్కరణలకు నాందిపలికిన ఎన్టీఆర్

గొప్ప సంస్కరణవాది ఎన్టీఆర్.. పేదవాడికి కడుపు నిండా తిండి, కట్టుకోడానికి బట్ట, నివాసానికి ఇల్లు ఉండాలన్న ఆశయంతో అనేక సంస్కరణలు తెచ్చి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే. ఎన్టీఆర్ పెట్టిన రూ 2బియ్యం ఈరోజు దేశంలో ఆహార భద్రతా చట్టానికి నాంది అయ్యింది. ఆడబిడ్డలకు ఆయనిచ్చిన ఆస్తిహక్కు ఈ రోజు దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. విద్యార్థులకు ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం ఇప్పుడు దేశవ్యాప్తమైంది. మాండలిక వ్యవస్థ తెచ్చి పరిపాలన పేదవాడి ముంగిటకు తెచ్చిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని సమాజం ఏర్పడాలన్నదే ఎన్టీఆర్ ఆశయం.. తెలుగువాడి ఆత్మగౌరవం కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం... అధికారం కోసమో, పదవుల కోసమో పెట్టిన పార్టీ కాదని అన్నారు. సమాజంలో సంపద సృష్టించి...ఆ సంపదను పేదలకు పంచిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు.

# తెలంగాణా గడ్డపై టిడిపికి గత వైభవం



ముఖ్యమంత్రులు కొనసాగించడం వల్లే హైదరాబాద్ త్వరితగతిన అభివృద్ధి చెందింది. ప్రస్తుత ఎపి సిఎం జగన్ మాదిరి ఆ రోజు చంద్రబాబు కట్టాడు కాబట్టి హైటెక్ సిటీని కూల్చివుంటే ఈరోజు ఐటి అభివృద్ధి చెంది ఉండేదా అని ప్రశ్నించారు. ఏపిలో ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసంపై చంద్రబాబు ఆవేదన చెందారు.

### సూర్యచంద్రులున్నంత కాలం టిడిపి ఉంటుంది: కాసాని

రాష్ట్రపార్టీ నూతన అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డ మీద, హైదరాబాద్ నడిబొడ్డున పుట్టిన పార్టీ తెలుగుదేశం. తెలంగాణను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబులకే దక్కుతుందన్నారు. సమాజాభివృద్ధి, పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పథకాలకు నాంది పలికింది టిడిపినే.. మంచి చెప్పే పార్టీ, మంచి చేసే పార్టీ టిడిపి.. బీదవర్గాలు, బడుగు బలహీన వర్గాలవారు గుండెల్లో పెట్టుకుని అభిమానించారు. సూర్యచంద్రులున్నంత కాలం తెలుగుదేశం ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి విజయం సాధించబోతోందని పేర్కొన్నారు.

పోలిట్ బ్యూరో నూతన సభ్యులు శ్రీ బక్కని నర్సింహులు మాట్లాడుతూ ఎన్టీఆర్, చంద్రబాబు ఆశీస్సుల వల్లే గ్రామ కమిటీ నుంచి రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా, పొలిట్ బ్యూరో స్థాయికి ఎదిగానన్నారు. జీవితాంతం పార్టీకి సేవలందించడమే తన విద్యుక్తధర్మమని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో కొన్ని దశాబ్దాలుగా గుట్టలుగుట్టలుగా పేరుకుపోయిన లక్షా 25 వేల ఫైళ్లనుపరిష్కరించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అప్పట్లో పెండింగ్ ఫైళ్ల పరిష్కారాన్ని ఒక యజ్ఞంగా చేపట్టిన విషయం గుర్తుచేశారు. సీనియర్ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో తెలంగాణ అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. చంద్రబాబు సూచనల మేరకే వాజ్‌పేయి హయాంలో గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రోడ్లు వచ్చాయని, మైక్రో ఇరిగేషన్ రైతులకు చేరువైందని గుర్తుచేశారు.

తెదేపా జాతీయ అధికార ప్రతినిధి శ్రీ నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ గడీల రాజ్యాన్ని అంతం చేసి గరీబోళ్ల రాజ్యం తెచ్చిన చరిత్ర తెలుగుదేశందేనని అన్నారు. పసుపు జెండాలో రైతు నాగలి, పేదల గుడిసె,కార్మికుడి చక్రమే అందుకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ గడ్డ, తెలుగుదేశం అడ్డాగా చేసేందుకు అందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్‌కుమార్ గౌడ్, తెలంగాణపార్టీ వ్యవహారాల సమన్వయకర్త శ్రీ కంభంపాటి రామమోహన్‌రావు, జాతీయపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ చిలువేరి కాశీనాథ్,క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ పార్టీ అధికార ప్రతినిధి, తిరునగరి జ్యోత్స్న, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయరామ్, మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, రాష్ట్రపార్టీ ఉపాధ్యక్షులు నందమూరి సుహాసిని, సామ భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫణీశ్వరమ్మ, డా సిహెచ్ పవన్ కుమార్, టిఆర్ ఎస్ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, అక్కపాక తిరుపతి, రాజ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు వాసాల సంపత్, మాజీ ఎంపిపి రమణ రావు, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఏఎస్ రావు, ఎం.శ్యాంసుందర్, మందూరి సాంబశివ రావు, ఎల్ఆర్ వెంకన్న, ముప్పిడి గోపాల్, సాయిబాబా, అక్కపాక తిరుపతి,వాసాల సంపత్,పెద్దపల్లి సత్యనారాయణ,జి.రమేశ్, కరిడె తిరుపతి,లక్ష్మీనారాయణ, సదానంద్ గైడ్,హనుమంత్, వెంకటరమణ, పొట్టిరాజు,సాయిబాబా, నందిగామ సత్యనారాయణ తదితరులు తెలుగుదేశంపార్టీలో చేరారు. పసుపు కండువాలు కప్పి చంద్రబాబువారిని పార్టీలోకి ఆహ్వానించారు.

## ఎన్టీఆర్ భవన్‌లో పసుపు పండుగ

### జ్ఞానేశ్వర్ ప్రమాణస్వీకారంతో కళకళ

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - హైదరాబాద్)

చాలారోజుల తర్వాత హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో పండుగ వాతావరణం నెలకొంది. కాసాని జ్ఞానేశ్వర్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దసంఖ్యలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు గురువారం ఉదయం చంద్రబాబు నాయుడు ఇంటివద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎన్టీఆర్ భవన్ వరకు జానపద కళాకారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు, బాణసంచా పేలుళ్లతో మార్మోగింది. బోనాలతో మహిళలు వెంటరాగా, వందలాది వాహనాలతో వేలాది అనుచరులతో ఎన్టీఆర్ భవన్‌కు తరలివచ్చారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం వేదికపై ఎన్టీఆర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. అర్చకులు పూజలు జరిపి ఆశీర్వచనం అందజేశారు, శేషవస్త్రాలు అందించారు. చంద్రబాబు సమక్షంలో పార్టీ అధ్యక్షునిగా సంతకం చేసి కాసాని జ్ఞానేశ్వర్ బాధ్యతలు చేపట్టారు.

### పెద్దమ్మ గుడిలో పూజలు, ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులు

దీనికి ముందు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ పెద్దమ్మ గుడి సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడనుంచి ఎన్టీఆర్ ఘాట్ కు వెళ్లి ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. అనంతరం శ్రీ చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లారు. జూబ్లీహిల్స్ చంద్రబాబు నివాసం నుంచి ఎన్టీఆర్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

### ఎన్టీఆర్ భవన్ కిటకిట

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, కాసాని అనుచరులతో ఎన్టీఆర్ భవన్ కిటకిట లాడింది. బాణసంచా మోతలతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులతో ప్రాంగణం కళకళలాడింది. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చిందంటూ అందరిలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు శ్రీ కాపా కృష్ణమోహన్ పార్టీకి రూ లక్ష విరాళం అందజేశారు. ఆయనను చంద్రబాబు అభినందించారు. పార్టీ బలోపేతానికి ఆర్థికంగా చేయూత అందిచేవాళ్లు అందించాలని, సంస్థాగతంగా పనిచేసేవాళ్లు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.



## హైదరాబాద్‌లో...

# చంద్రన్నకు బ్రహ్మరథం





























జాతీయం

NATIONAL NEWS

# ఆధార్ నిబంధనల్లో కీలక మార్పు

న్యూఢిల్లీ, నవంబరు 10: ఆధార్ కార్డుకు సంబంధించిన నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం ఒక కీలక మార్పు చేసింది. ఆధార్ నమోదు తేదీ నుంచి 10ఏళ్ల పూర్తి అయిన తర్వాత కార్డుదారుల సమాచారాన్ని తప్పనిసరిగా కనీసం ఒక్క సారైనా అప్‌డేట్ చేసుకోవాలి.

ఈ మేరకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ గురువారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రెపాజిట రీలో(సీఐడీఆర్) కచ్చి తమైన ఆధార్ సమాచారాన్ని కొనసాగించేందుకు ఇది దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. " ఆధార్ నంబర్ ఉన్న వ్యక్తులు ఎన్‌రోల్‌మెంట్ తేదీ నుంచి ప్రతి 10 ఏళ్లకోసారి ధృవీకరణ పత్రాలను అప్‌డేట్ చేసుకోవాలి. ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ (సీఓఐ), ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ (సీఓఏ) పత్రాలను సమర్పించి అప్‌డేట్ చేసుకోవచ్చు. సీఐడీఆర్‌లో ఖచ్చితమైన సమాచారాన్ని కొనసాగించేందుకు కాలానుగుణంగా అప్‌డేట్ చేసుకోవాలి" అని గెజిట్‌లో కేంద్రం స్పష్టం చేసింది.

# 17 నుంచి శబరిమల యాత్ర

**14 వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు ◆ మద్యం, డ్రగ్స్, పొగాకు వాడకంపై నిషేధం**




తిరువనంతపురం, నవంబరు 10: ఈ నెల 17న అయ్యప్ప భక్తుల శబరిమల యాత్ర ప్రారంభం కానుంది. కేరళ పోలీస్ శాఖ యాత్రకు భారీ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు చేసింది. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ అధికారుల సమన్వయంతో భద్రతా ఏర్పాటు చేశారు. దారిపొడవునా పోలీస్ చెక్ పోస్టులు, సీసీటీవీ కెమెరాలను ఏర్పాటుచేశారు. కేరళ రాష్ట్ర పోలీస్ చీఫ్ అనిల్ కాంత్ బుధవారం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ ఏడాది భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని ఆయన విలేకరులకు చెప్పారు. దాదాపు 14 వేల మంది పోలీసులతో భక్తులకు భద్రత కల్పిస్తామన్నారు. వివిధ ప్రాంతాల్లో మొత్తం 134 సీసీటీవీ కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. పక్క రాష్ట్రాలకు చెందిన పోలీసులను కూడా ఇక్కడ భద్రతా ఏర్పాట్లలో భాగం చేసినట్లు వివరించారు. కేరళ రోడ్డురవాణా సంస్థ ప్రత్యేకంగా బస్సులను నడిపిస్తోందని తెలిపారు. నీలక్కల్ వరకే ప్రైవేటు వాహనాలను అనుమతిస్తామని, అక్కడి నుంచి కేవలం ఆర్టీసీ బస్సులనే పంపా వరకు అనుమతిస్తామని చెప్పారు.

## మద్యం, డ్రగ్స్, పొగాకు వాడకంపై నిషేధం

అయ్యప్పస్వామి భక్తులు పరమ పవిత్రంగా భావించే కేరళలోని శబరిమల క్షేత్రంలో రెండు నెలల పాటు 'మండలం మకరవిళక్కు' పండుగ వైభవంగా జరుగుతుంది. ఆలయ పరిసరాలను ఈ నెల 14 నుంచి వచ్చే ఏడాది జనవరి 22వ తేదీ వరకు 'లిక్కర్, డ్రగ్స్ ఫ్రీ జోన్'గా కేరళ ప్రభుత్వం ప్రకటించింది. మందు, డ్రగ్స్, పొగాకుపై నిషేధాన్ని ఎవరూ ఉల్లంఘించ కుండా పోలీసులు, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారు. శబరిమల ఆలయ పరిసరాలతో పాటు పంబ, త్రివేణి, మరకూట్టం, శబరి పీడంతో పాటు పెరినాడు, కొల్లాములా గ్రామాల్లో కూడా ఈ నిషేధం వర్తిస్తుంది. రెండు నెలల పాటు జరిగే ఈ పండుగ జనవరి 15వ తేదీన ముగుస్తుంది.

# వైస్ చాన్స్‌లర్ బాధ్యతల నుంచి గవర్నర్ తొలగింపు

## కేరళ ప్రభుత్వం అసాధారణ నిర్ణయం

తిరువనంతపురం: కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌ను కేరళ కళామండలం డీమ్డ్‌యూనివర్శిటీ ఛాన్సలర్ హెూదానుంచి పినరయి విజయన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గురువారం తొలగించింది. దీంతో గతకొంతకాలంగా గవర్నర్, వామపక్ష ప్రభుత్వానికిమధ్య కొనసాగుతున్న యుద్ధం తారాస్థాయికి చేరుకున్నట్లుయింది.

గవర్నర్ ఖాన్ స్థానంలో కళలు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖుడ్ని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా నియమించేలా నిబంధనలను మారుస్తున్నట్లు ప్రకటించింది. వైస్ ఛాన్సలర్ల నియామకంతో సహా విశ్వ విద్యాల యాల పనితీరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ మధ్య విభేదాలు తలెత్తిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నిన్న కేరళ ప్రభుత్వం గవర్నర్ స్థానంలో ప్రముఖ విద్యావేత్తలను యూనివర్సిటీ చీఫ్‌లుగా నియమించాలని ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్, బీజేపీ రెండూ వ్యతిరేకించాయి. డీమ్డ్ యూనివర్శిటీ యొక్క పాలనా వ్యవస్థ, నిర్వహణ నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయా లను అనుసరించాలని కేరళ కళామండలం యూని వర్సిటీ సవరించిన నియమాలు కూడా చెబుతున్నా యి. కొత్త నియమవళిలో ఛాన్సలర్ పదవి ప్రాయో జిత సంస్థచే నియమించబడి కళ, సాంస్కృతిక రంగంలో ప్రముఖ వ్యక్తిగా ఉండాలని నిర్వచిం చాయి. ఛాన్సలర్ పదవీకాలానికి సంబంధిం చిన నిబంధనను కూడా సవరించారు. నూతన నిబంధనల ప్రకారం ఐదేళ్ల పదవీకాలాన్ని రెండవసారి కొనసాగే అవకాశం ఉంది. కేరళతో పాటు, బిజెపియేతర ప్రభుత్వాలు అధి కారంలో ఉన్న మరో రెండు దక్షిణాది రాష్ట్రాల్లో గవర్న ర్‌లు, ప్రభుత్వాల మధ్య ఘర్షణ బుధవారం తారాస్థా యికి చేరింది. తెలంగాణలో గవర్నర్ తమిళ సై తన ఫోన్ ట్యాప్ చేశారని అనుమానం వ్యక్తం చేశారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని కూడా రీకాల్ చేయాలని స్టాలిన్ ప్రభుత్వం కోరింది.








## పెరిగిన జీవనవ్యయానికి నిరసనగా

# సమ్మెకు సిద్ధమైన బ్రిటన్ కార్మికసంఘాలు

లండన్: పెరిగిన జీవన వ్యయంతో కొట్టుమిట్టాడుతున్న లక్షమంది ఉద్యోగులు గురువారం సమ్మెకు అనుకూలంగా ఓటు వేశారు. హెూమ్ ఆఫీస్, రవాణా శాఖ, పెన్షన్‌ల శాఖతో సహా 126 ఎంప్లాయర్ ఏరియాల్లో పనిచేస్తున్న పబ్లిక్ అండ్ కమర్షియల్ సర్వీసెస్ యూనియన్‌లోని సగానికిపైగా సభ్యులు సమ్మెకు అనుకూలంగా ఓటు వేశారు. వాకౌట్ ద్వారా నిరసన తెలపడానికి అవసరమైన 50శాతం థ్రెషోల్డ్‌ను అధిగమించారు. బ్రిటన్‌లో ప్రభుత్వ సివిల్ సర్వీస్‌లో ఉన్న వారు సమ్మె చేయాలంటే నిర్ణీత సంఖ్యలో ఓట్లు అవసరం, ఆ సంఖ్యను అధిగమిస్తే కార్మికులు చేపట్టే నిరసనలను ధిక్కారంగా చూడలేరని గ్రహించాలని పిసిఎస్ జనరల్ సెక్రటరీ మార్క్ సెర్వోత్కా అన్నారు. ప్రభుత్వం మామాటలను వినడంలో విఫలమైతే, ప్రజా జీవితంలోని ప్రతి మూలకు చేరుకునే సుదీర్ఘ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించడం కంటే మాకు వేరే మార్గం లేదని అన్నారు. కరోనా సమయంలో మహమ్మారి సమయంలో దేశాన్ని నడిపించడంలో పౌర సేవకులు ఇష్టపూర్వకం గానే శ్రద్ధగా బాధ్యతలు నిర్వర్తించి కీలకపాత్ర పోషిం చారని తెలిపారు. దేశంలోని అధిక ద్రవ్యోల్బణం రేటుకు తగ్గట్టుగా 10శాతం వేతన పెంపుదల చేయా లని యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. బ్రిటన్లో జీవన వ్యయ సంక్షోభం సమ్మెలకు దారి తీస్తోంది. రైలు కార్మికులు, న్యాయ సిబ్బంది, డాక్టర్లు, నర్సులు కూడా బయటకు వెళ్తున్నారు.

---

## భారతీయ వంటకాలపై

# ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు మక్కువ

### వారానికి రెండుసార్లు భారతీయ రెస్టారెంటు నుంచి వంటకాలు



టెల్ అవీవ్: ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లోని భారతీయ రెస్టారెంట్ 'తందూరి టెల్ అవీవ్'కు ప్రత్యేకమైన స్థానం ఉంది. దేశంలో సుదీర్ఘకాలం ప్రధాన మంత్రిగా పనిచేసిన బెంజిమిన్ నెతన్యాహు తన భార్య సారాతో తొలిడేటింగ్‌లో ఈ రెస్టారెంట్‌లోనే కలుసుకున్నారు. నెతన్యాహు, అతని భార్య సారా నెతన్యాహు మొదటి డేట్... టేబుల్ నంబర్ 8 అని రెస్టారెంట్ యజమాని రీనా పుష్కర్ణ చెబుతారు. తమ రెస్టారెంట్‌లోని టేబుల్‌ని గర్వంగా చూపిస్తూ ఆమె గతాన్ని గుర్తు చేసుకున్నారు. జాతీయ ఎన్నికలలో మెజారిటీతో తిరిగి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్న నెతన్యాహుని ఆమె తాజాగా కస్టమర్‌గా కలుసుకున్నారు. నెతన్యాహు భారతీయఆహారాన్ని ఇష్టపడతారని, వారానికి కనీసం రెండుసార్లు తమ రెస్టారెంట్‌లో భోజనం ఆర్డర్ చేస్తారని తెలిపారు. అతనికి బటర్ చికెన్, కరాహి చికెన్ అంటే చాలా ఇష్టమని తెలిపారు. నెతన్యాహు 2017 జూలైలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆతిథ్యం ఇచ్చినప్పుడు ఇండియన్ రెస్టారెంట్‌లో తన డేట్‌ను గుర్తుచేసుకుని ఇక్కడ ఆహారం చాలా బాగుంటుందని తెలిపారు. 2017లో భారత ప్రధాని ఇజ్రాయిల్ వచ్చినపుడు ఆయనకు విందు సిద్ధం చేయమని తనను అడిగిన విధానాన్ని రీనా పుష్కర్ణ సోదాహరణంగా వివరించారు.

ఇజ్రాయెల్ పర్యటనలో ప్రధాని మోదీకి నెతన్యాహు తన ప్రేమకథను వివరిం చారని రీనా పుష్కర్ణ గుర్తు చేసుకున్నారు. భారతీయ ఆహారం పట్ల నెతన్యాహుకి ఉన్న ప్రేమకు ప్రతిబింబం గా 73 ఏళ్ల ఇజ్రాయెల్ నాయకుడికి గురువారం రెస్టారెంట్ నుండి ఆహారం పంపించారు. ప్రధాని నెత న్యాహు ఈరోజు లంచ్‌కి తందూరీ చికెన్ తింటారు. ఆయనకు తందూరీ చికెన్ అంటే ఇష్టం, గ్రిల్ చేసిన పదార్థాలంటే ఇష్టం, కోషర్ పరిమితుల కారణంగా మేము టిక్కా మసాలా స్టైల్‌లో తయారుచేసే బటర్ చికెన్ సాస్‌ని ఇష్టపడతారు. నెతన్యాహు కుటుంబానికి పచ్చి కొత్తిమీర ఇష్టం లేదని రీనా పుష్కర్ణ అన్నారు. ప్రధాని మోదీ, నెతన్యాహు మధ్య వ్యక్తిగత బంధం గురించి కూడా ఆమెమాట్లాడారు. బంధాలు (భారత్–ఇజ్రాయెల్) వేగంగా ముందుకు సాగడం నేను చూస్తున్నాను. ప్రధాని నెతన్యాహు, ప్రధాని మోడీ మధ్య ఆప్యాయతను నేను చూశానని ఆమె తెలిపారు.



### మేరీల్యాండ్ నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా

## భారతీయ అమెరికన్ అరుణా మిల్లర్

### చంద్రబాబునాయుడు అభినందనలు

మేరీల్యాండ్(యుఎస్ఎ): భారతీయ సంతతితికి చెందిన తెలుగుతేజం అరుణామిల్లర్ మేరీల్యాండ్ లెఫ్ట్‌నెంట్ గవర్నర్ గా నామినేట్ అయ్యారు. మేరీల్యాండ్ తొలి ఇండో అమెరికన్ లెఫ్ట్ నెంట్ గవర్నర్ గా ఆమె చరిత్ర సృష్టించారు. అమెరికాలో కీలకపదవి పొందిన సౌతేషియాకు చెందిన తొలిమహిళగా కూడా అరుణా మిల్లర్ రికార్డు నెలకొల్పారు. మేరీల్యాండ్ గవర్నర్ గా అరుణా మిల్లర్ నామినేట్ కావడంపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు.అమెరికాలో తెలుగుజాతి కీర్తిపతాకను ఎగురవేసిన అరుణాముల్లర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చంద్రబాబునాయుడు ఆకాంక్షించారు.

# మైనార్టీలో ద్రోహి జగన్‌రెడ్డి : శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబరు 10: మైనార్టీలకు జగన్మోహన్‌రెడ్డి ద్రోహం చేశారని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో మైనార్టీ సంక్షేమం కోసం వినూత్న పథకాలను ప్రవేశపెట్టి వారి జీవన ప్రమాణాలు పెంచింది. కాని నేడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలతో అందరికీ ఇస్తున్న పథకాలను సైతం మైనారిటీ బడ్జెట్లో లెక్కించి తిమ్మిని బమ్మిని చేసి గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి వంచిస్తున్నారు. మైనార్టీలకు ఇస్లామిక్ బ్యాంకు పెడతాం, దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు అందిస్తామంటూ మైనార్టీ ఓట్లు దండుకొని నేడు హామీల అమలును గాలికి వదిలేసిన జగన్మోహన్‌రెడ్డి మైనార్టీ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. అంతేకాకుండా మైనార్టీలకే ఖర్చు చేయాల్సిన దాదాపు రూ.1.483.62 కోట్ల నిధులను దారి మళ్లించారు. స్వయం ఉపాధి యూనిట్లకు స్వస్తి పలికి ముస్లిం, క్రైస్తవ మైనారిటీ యువత స్వావలంబనకు ముగింపు పలికారు. ఉన్నత విద్య, విదేశీ విద్య, మైనార్టీ విద్యార్థులకు అందని ద్రాక్ష చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా ముస్లిం యువతకు పెళ్లి కానుకగా ఇచ్చే దుల్హన్ పథకానికి చమరగీతం పాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు పండుగల వేళ మైనారిటీ పేదలకు ఇచ్చిన రంజాన్ తోఫా పథకాన్ని వైసీపీ ప్రభుత్వం మాయం చేసిందన్నారు. ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి సహాయం ముస్లింలకు ఎంతగానో ఉపయోగపడుతుందని నాడు చంద్రబాబు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలు అమల్లోకి తెచ్చింది ఏటా 10 వేలమంది ముస్లిం యువతకు చంద్రబాబు ప్రభుత్వంలో ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. కానీ జగన్ మోహన్ రెడ్డి ఒక్క రూపాయి విడుదల చేయకపోగా మైనార్టీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారన్నారు. టిడిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దర్గాలు, మసీదులు, ఖబరోస్తాన్లు, అషూర్ ఖానాలు, ఈద్గాలు, ముస్లిం ప్రార్థనా మందిరాలకు మరమ్మత్తులు నిర్మాణాలకు ఒక్కో జిల్లాకు రూ.2.50 కోట్లు మంజూరు చేశారు. అయితే జగన్ ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదన్నారు. స్కిల్ డెవలప్ సెంటర్ను నిర్వీర్యం చేశారన్నారు. మూడున్నర ఏళ్లుగా వక్ఫ్ భూములు అన్యాక్రాంతానికి గురి అవుతున్నాయి. మైనారిటీలపై దాడులు పెరిగిపోయాయి. నంద్యాలకు చెందిన అబ్దుల్ సలాం కుటుంబం వైసిపి నాయకులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది మైనార్టీ మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.

# జగన్ హటావో.. ముస్లిం మైనార్టీల బచావో

● నసీర్ అహమ్మద్



గుంటూరు తూర్పు (చైతన్యరథం) నవంబరు 10: ముస్లిం మైనారిటీలకు జగన్ చేస్తున్న అన్యాయంపై గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నసీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మైనార్టీల దినోత్సవంను మైనార్టీల దగా దినోత్సవంగా మార్చిన జగన్ రెడ్డిపై జగన్‌కు హటావో ముస్లిం మైనారిటీలను బచావో... నేడు ఉదయం 9.గంల నుండి మధ్యాహ్నం 1.గం వరకు చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీలు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ గని, గుంటూరు తూర్పు మైనారిటీ అధ్యక్షులు పఠాన్ జమీర్, గుంటూరు పశ్చిమ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్, తాడికొండ మైనారిటీ అధ్యక్షులు షేక్ సుభాని మరియు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం సొమ్ములు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం జగన్‌రెడ్డిదే : గన్ని వీరాంజనేయులు




ఉంగుటూరు (చైతన్యరథం) నవంబరు 10 : ఉంగుటూరు మండలం నల్లమాడు మరియు కంసాలిగుంట గ్రామాలలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. నల్లమాడు మరియు కంసాలిగుంట గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జగన్ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించిన గన్ని ఒక్క చాన్స్ అని చెప్పి ప్రజలను నిలువునా జగన్ రెడ్డి పాల్లనకు అనర్హుడని విమర్శించారు. ధాన్యం మాసూలు చేసి 15 రోజులు అయ్యి రోడ్ల వెంబడి ధాన్యం నెట్టులు వేసుకుని కొనేవాడు లేక రైతులు ఎదురుచూస్తునారని, ప్రభుత్వం కొనదు ప్రైవేటుగా మిల్లర్ల దగ్గర అమ్ముకుందాం అన్నా వెసులుబాటు ఇవ్వని గుడ్డి ప్రభుత్వం అని అన్నారు. గతంలో రైతులు తోలిన ధాన్యానికి ఇప్పటికి సొమ్ములు ఇవ్వని అసమర్థ ప్రభుత్వం ఈ ప్రభుత్వం అని అన్నారు. మెట్టలో పామాయిల్ ధర పతనంతో రైతు కుదేలయ్యాడని వరి రైతులను పామాయిల్ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బోర్లకు మీటర్లు రైతుల మెడకు ఉరితాళ్ళని ఎన్నికల ముందు ఇలా మోసం చేస్తావని తెలియక నీకు ఓట్లేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ మీరా, ఇమ్మని గంగాధర్, నల్లా ఆనంద్, కడియాల రవిశంకర్, బొమ్మిడి అప్పారావు, రాందే రాజారావు, పొన్నం బుజ్జి, మొగల్లాపు సుభాష్, సింగూలూరి రామకృష్ణ, సుంకవల్లి మధు, పాతూరి నాని, ఆచంట సత్తిబాబు, కంసాలిగుంట సర్పంచ్ శ్రీలాంత్ కంసాలిగుంట తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు మరియు ఇతర తెలుగుదేశం కుటుంబ నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల్ని మోసం చేస్తున్న జగన్‌రెడ్డి



శ్రీకాకుళం (చైతన్యరథం) నవంబరు 10: నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు, స్థానిక టీడీపీ నాయకులతో శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మి దేవి స్వగ్రామం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మీ దేవి గారు నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులును అభినందిస్తూ సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం లక్ష్మీదేవి మాట్లాడుతూ... మత్స్యకారులకు వైసీపీ ప్రభుత్వం అన్నివిధాలుగా మోసం చేస్తుందని ఆరోపించారు. ఏ మంత్రి అయినా ఆయా మత్స్యకార గ్రామాల్లో పర్యటిస్తున్నారా, వారి బాధలు తెలుసుకుంటున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హాయాంలో అప్పటి కలెక్టర్ లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో మత్స్యకారులకు రూ.7 కోట్లు విలువైన బోటులు, ఇతర పరికరాలను సబ్సీడీపై అందజేసినట్లు తెలిపారు. ఇప్పటి ప్రభుత్వం మత్స్యకార బరోసా అందరికి వర్తింపజేయడం లేదని, కొందరికే ఇస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తూ అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మత్స్యకార కోపరేటివ్ సొసైటీలకు ఎన్నిక నిర్వహిస్తే ఏకగ్రీవంగా 4గురిని ప్రజలు గెలిపించుకున్నారని రానున్న రోజుల్లో అసలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గనగల్లవాని పేట సొసైటికీ బర్రి అమ్మోరు, చిన్న గనగళ్లవానిపేట సొసైటీకి బర్రి అప్పారావు, నర్సయ్య పేట సొసైటీకి మైలపల్లి నీలవేణి, పుక్కల్ల పేట సొసైటీకి గనగళ్ల శివ ఎన్నికైనట్లు తెలియజేస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్రి రామారావు, ఎంపిటిసి చీకటి అమ్మోజి, ప్రెసిడెంట్‌గా బర్రి అమ్మోరు, వైస్ ప్రెసిడెంట్‌గా సూర్ని సురేష, కార్యదర్శిగా బర్రి గురుమూర్తి, సెక్రటరీగా బర్రి లక్ష్మణరావు, డైరెక్టర్లుగా గనగళ్ళ తాతారావు, బర్రి తాతారావు, కొమర గురుమూర్తి, పుక్కళ్ళ రాము మత్స్యకార నాయకులు పుక్కల అప్పలస్వామి, అమ్మోజిరావు, కృష్ణ, గనగళ్ల కామయ్య తదితరులు ఉన్నారు.

# నూజివీడులో ఇంటింటికి ముద్దరబోయిన



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 10: ఇంటికి మన-ముద్దరబోయిన కార్యక్రమంలో భాగంగా గురువారం నూజివీడు పట్టణం 1వ వార్డులో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పర్యటించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పరిపాలనను ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూజివీడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మండా శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చేన్నారావు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీరకుమార్, వార్డ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి మోహన్‌రావు, రాష్ట్ర డ్వాక్రా అంగన్వాడీ సాధికార కమిటీ సెక్రటరీ సయ్యద్ నజీమా, దంగుడు బియ్యం గోపి, రెడ్డి శ్రీనివాసరావు, రామనొల్ల సురేష్, గంట శ్రీకృష్ణ, మున్నా, చామంతి వెంకటేశ్వరరావు, గంట శివ, సిద్దయ్య, ఏలూరు పార్లమెంట్ మహిళా కమిటీ సభ్యురాలు గోల్లు దుర్గాదేవి, కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు అధ్యక్షులు జగ్గవరపు వెంకటరెడ్డి, ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత నాయకులు గోగినేని మధు కిరణ్, షేక్ వజీర్, రాయి రంగారావు, గోళ్ళ చింతలు, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తట్టుకోల్ల శివ నాగరాజు, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్, షేక్ మునాఫ్, సి రెడ్డి సత్యనారాయణ, షేక్ జిలానీ, తురక మాణిక్యాలరావు, మరడా దుర్గారావు, తుమ్మలపల్లి అశోక్, తల్లిబోయిన సత్యనారాయణ, కాటేపల్లి సత్యనారాయణ, ముసునూరు మండల ఐటీడీపీ అధ్యక్షులు రేగుల ప్రకాష్, పండేటి వెంకటేశ్వరరావు, తల్లిబోయిన కృష్ణ, తల్లిబోయిన వెంకటేష్, కల్వకొల్లు కృష్ణ, నల్లిబోయిన కోటేశ్వరరావు, కొణతం మారయ్య బాబు, రవిబాబు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిడ్కో గృహాలు కేటాయించాలి

- పిఠాపురంలో వర్మ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి



పిఠాపురం (చైతన్యరథం) నవంబరు 10: లబ్దిదారులకు ప్రభుత్వం వెంటనే టిడ్కో గృహాలు అందజేయాలని, గృహాలు అందించే వరకు ప్రభుత్వం ఈఎమ్ఐలు వసూల్ చేయొద్దని టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎస్.ఎన్.వీ వర్మ డిమాండ్ చేశారు. లబ్దిదారులకు టిడ్కో గృహాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మున్సిపాల్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ శ్రేణులు, లబ్దిదారులతో నిరసన తెలియజేశారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... మూడున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకూ జగన్ ప్రభుత్వం టిడ్కో గృహాలు అందజేయకుండా లబ్దిదారుల ఖాతాల నుండి ఈఎమ్ఐ పేరుతో డబ్బులు వసూల్ చేస్తున్నారని అన్నారు. ఒక వైపు ఇల్లులు దక్కక, మరో వైపు పేద ప్రజలు నేటి వరకూ ఇంటి అద్దె రూపేనా సుమారు రూ.20కోట్ల వసూల్ చేయడం దుర్మార్గమని, తక్షణమే లబ్దిదారులకు గృహాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రామంలో పిఠాపురం, గొల్లప్రోలు టౌన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర రావు, గుండ్రా సుబ్బారావు, మరియు గొల్లప్రోలు మాజీ మున్సిపాల్ చైర్మన్ సీరం మాణిక్యం, పిఠాపురం టౌన్ మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ పిల్లి చిన్న, మరియు కౌన్సిలర్ అల్లవరపు నగేష్, కోళ్ళ బంగారు బాబు, పంపనబోయిన అన్నపూర్ణ, అయితే రాంబాబు, రాయుడు శ్రీనువాస్, మరియు నాయకులూ నల్ల శ్రీను, కోరుప్రోలు శ్రీను, దేవరపల్లి రామారావు, సోము సత్యనారాయణ, సురవరపు సుబ్బారావు, దుర్గాడ విజయలక్ష్మి, బోడపాటి పద్మ, పెదిరెడ్ల నంది, షేక్ యాసిన్, నల్లా గోవింద్, ఆలపు సూరిబాబు, ఆలం దొరబాబు, అడ్డూరి శ్రీను, రాయవరపు తిరుమలరావు, బస్వ సత్యనారాయణ, గుళ్ళ సుబ్రహమణ్యం, చోడిశెట్టి శేషగిరి, మట్ట గణేష్, కరణం సాయి బాబా, మరియు లబ్దిదారులు, కార్యకర్తలు, నాయకులూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ మాజీ సర్పంచ్ చిన్న ఎర్రిస్వామి మృతి!

- మాదినేని ఉమామహేశ్వరనాయుడు



కళ్యాణదుర్గం (చైతన్యరథం) నవంబరు 10: టీడీపీ మాజీ సర్పంచ్ కే.చిన్న ఎర్రిస్వామి అనారోగ్య కారణాల వల్ల గురువారం మృతి చెందారు. నియోజకవర్గానికి చెందిన గోళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ కే.చిన్న ఎర్రిస్వామి మృతికి ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. చిన్న ఎర్రిస్వామి పార్టీ పటిష్టతకు తగిన కృషి చేశారని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మురళీ, గోళ్ళ ఎంపీటీసీ ఓబ్బన్న, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి, కామక్కపల్లి నాగరాజు, వన్నూరు స్వామి, లక్ష్మన్న, మారుతిరెడ్డి, మునిసిపాలిటి ఐటీడీపీ కో ఆర్డినేటర్ అనిల్, మోహన్, తదితరుల పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత మృతికి నివాళులర్పించిన జితేంద్రగౌడ్



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 10: తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మృతికి టీడీపీ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నివాళులు అర్పించారు. గురువారం తెల్లవారుజామున అనారోగ్యం కారణంగా గుంతకల్లు మండలం నెలగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బండిమీద శ్రీనివాసులు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ నెలగొండ గ్రామానికి వెళ్లి శ్రీనివాసులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జితేంద్ర గౌడ్ శ్రీనివాసులు కుటుంబాన్ని ఓదార్చారు. శ్రీనివాసులు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మునూరు వెంకటేష్, రాయల రామయ్య, రాజా, బండమీద రమేష్, చంద్ర, వెంకటరాముడు, లక్ష్మన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేమన విగ్రహం తొలగింపు దుర్మార్గం : వికాస్ హరి




కడప (చైతన్యరథం) నవంబరు 10: జగన్మో హన్‌రెడ్డికి విగ్రహాల పిచ్చి పట్టుకుందని, తన తండ్రి విగ్రహాలు ఊరువాడ ఏర్పాటు చేస్తూ అమితానందం పొందుతున్నారని, ఇందులో భాగంగానే ప్రజాకవి వేమన విగ్రహాన్ని సైతం తొలగించి వైఎస్ఆర్ విగ్రహం పెట్టడం దుర్మార్గమని, టీడీపీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరి వ్యాఖ్యానించారు. వైవి యూనివర్సిటీలో యోగివేమన విగ్రహాన్ని తొలగించి వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆయన ఖండించారు. ప్రజాకవి వేమన విగ్రహాన్ని యధాస్థానంలో ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. విగ్రహాల ఏర్పాటుపై పెట్టిన శ్రద్ధ పాలనపై పెడితే బాగుంటుదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ అధికార ప్రతినిధి అమూరి బాలదాసు, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరిరామ్ ప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, ఎస్సీసెల్ పార్లమెంట్ కార్యదర్శి గద్దం శ్రీనివాసులు, ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు ఓబులేశు, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను దోచేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం

● వినుకొండలో జీవీ ఆంజనేయులు బాదుడే బాదుడు



వినుకొండ (చైతన్యరథం) నవంబరు 10: పేదలను జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచేస్తుందని నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల్ని పీక్కుతింటుందని వినుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జీ.వి ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండలంలోని కొప్పకొండ తండా, గణేషునిపాలెం గ్రామాల్లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజల పాలిట జలగలా మారారని అన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని, ఏ గ్రామంలో సైతం కనీసం డ్రైనేజీ వ్యవస్థ కూడా బాగుచేయలేకపోవడం బాధాకరమన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని, అధిక వర్షాలు, వైరస్లతో పంట నష్టపోయి అప్పులుపాలైన రైతులను, కౌలు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన సాగుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే జగన్ రెడ్డి ప్యాలెస్‌కు పరిమితమైయ్యారని అన్నారు. ఇలాంటి దోపిడీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నందిగామలో 100వ రోజుకు చేరిన అన్నా క్యాంటీన్

● పేదలకు భోజనం వడ్డించిన దేవినేని ఉమా, తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) నవంబరు 10: నందిగామలో అన్న క్యాంటీన్ 100వ రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ నేతలు, అన్న క్యాంటీన్ నిర్వాహకులు మరియు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యతో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కలిసి పాల్గొన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... నందిగామలో తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వంద రోజులుగా పేదలకు అన్నదానం నిర్వహిస్తుండడం అభినందనీయమని, పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలన్నది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీర్చేందుకు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేస్తే వైసీపీ సర్కార్ వాటిని మూసివేసి పేదల కడుపు కొట్టిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా చంద్రబాబు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తుంటే ప్రభుత్వం కూల్చివేతలు, బెదిరింపులు, దాడులతో దుర్మార్గాలకు దిగిందన్నారు. చందర్లపాడు మండలం ఏటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ వారి ఆధ్వర్యంలో 35 క్వింటాళ్ల బియ్యం అన్న క్యాంటీన్‌కు అందించడం అభినందనీయమన్నారు. అన్న క్యాంటీన్ నిర్వాహకులు స్వచ్ఛందంగా 100 రోజులుగా పేదవారికి పట్టెడన్నం పెట్టడానికి వారి పనులను సైతం పక్కన పెట్టి సేవ చేయడం నిజంగా అభినందనీయమన్నారు. నందిగామలో చంద్రబాబుపై దాడి జరిగితే ఇంతవరకు నిందితులను పట్టుకోవడం చేతకాలేదని, సాక్షి పత్రిక మాత్రం విషపు రాతలు రాస్తుందన్నారు. రాష్ట్రం అరాచక శక్తుల చేతుల్లో వెళ్లిందని, రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

## పేదలకు అందవలసిన రేషన్ బియ్యం మాయం

● అయ్యన్నపాత్రుడు ఆగ్రహం



విశాఖ (చైతన్యరథం) నవంబరు 10: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన లక్షలాది టన్నుల బియ్యానికి సంబంధించి 5.40 లక్షల టన్నులకు లెక్కలు లేవని కేంద్ర మంత్రి వెల్లడించినట్లు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ బియ్యం కుంభకోణంలో ఒక మంత్రి, మరో మాజీమంత్రి ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన నర్సీపట్నంలో మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో ఆయన మాట్లాడుతూ ఈ బియ్యాన్ని కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కుంభకోణంపై సిబిఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పేదల బియ్యాన్ని ఈ విధంగా స్వాహా చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వారం రోజుల కిందట టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి ఈ విషయంపై ముఖ్యమంత్రిని ప్రశ్నించినా స్పందన లేదన్నారు.

## పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




మచిలీపట్నం (చైతన్యరథం) నవంబరు 10: వచ్చే ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు శ్రేణులకు పిలుపునిచ్చారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గురువారం మచిలీపట్టణం పార్లమెంట్ పరిధిలోని అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. పార్టీ పటిష్టకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయన శ్రేణులకు వివరించారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలియజెప్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జగన్‌రెడ్డి అరాచకాన్ని ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన ఖర్మ కొద్ది దొరికాడు ఈ జగన్‌రెడ్డి

● దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు



మైలవరం (చైతన్యరథం) నవంబరు 10: మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఆత్మీయ సమావేశాలలో భాగంగా జక్కంపూడి కాలనీలో 21వ రోజు జరిగిన ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రతి బ్లాక్‌కు సంబంధించిన సమస్యలను స్వయంగా రాసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవస్థల మీద నమ్మకాన్ని ప్రభుత్వం చంపేసిందని, విజయవాడ నడిబొడ్డులో ఇటువంటి పరిస్థితి ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. జగన్ రెడ్డి పరిపాలన చూసి ప్రజలంతా "ఇదేం ఖర్మ రా..!" అని బాధపడుతున్నారని, ప్రజలు సమస్యలతో అల్లాడుతుంటే ఎమ్మెల్యే ఇక్కడకు రాడు! తన వద్దకు వెళ్తే పట్టించుకోవడం లేదన్నారు. 20 రోజులుగా నేను ప్రజల సమస్యలు చెబుతుంటే వచ్చిన కలెక్టర్ సచివాలయంలో వాలంటీర్ల మధ్యలో కూర్చొని వెళ్లిపోతాడా? దోమలు లేకుండా చేయాల్సిన ప్రభుత్వం.. రెడ్ క్రాస్ సొసైటీ ఇచ్చిన వంద దోమతెరలు పంచి వెళ్ళిపోవడం సిగ్గుచేటున్నారు. నేను వచ్చి అడిగితే బస్సులు వేస్తారా? నేను వచ్చి అడిగితే డాక్టర్లను పంపుతారా? చంద్రబాబు కట్టిన టిడ్కో ఇళ్లను ఎన్నేళ్లు పేదలకు ఇవ్వకుండా ఆపుతారా? అని ప్రశ్నించారు.

# జగన్ పాలన పట్ల ప్రజలు విరక్తి చెందారు

● నిడదవోలులో టీడీపీ శ్రేణుల బాదుడే బాదుడు



**నిడదవోలు (చైతన్యరథం) నవంబరు 10:** జగన్‌రెడ్డి పాలనపై ప్రజలు విరక్తి చెందారని ఎన్నికలు ఎప్పుడూ జరిగినా టీడీపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎదురుచూస్తున్నారని నిడదవోలు పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. గురువారం నిడదవోలు పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించిన బాదుడే బాదుడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనను వివరిస్తూ ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు, ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తాం : వర్ల కుమార్ రాజా



**పామర్రు (చైతన్యరథం) నవంబరు 10:** ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాటం చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా వెల్లడించారు. పామర్రు టౌన్‌లో రెండో రోజు నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశంపార్టీ పేద ప్రజల కోసం పని చేసిందని, వైసీపీ పేదల జీవితాలతో ఆటలాడుతూ వారిని మరింత పేదలను చేస్తోందని కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలు అర్హులకు అందడం లేదన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే పేదల కష్టాలు తీరుతాయని, చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈడేనాని, 2వ వార్డ్ మెంబెర్ సాలిమట్టి శంకర్రావు, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, గంటయ్య, తలారి పాండు, దాలిపర్తి ప్రసాద్, నాని, టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరావు, చాట్ల రామారావు, చింతేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీగెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలి : చల్లా రామచంద్రరెడ్డి



**పుంగనూరు (చైతన్యరథం) నవంబరు 10:** వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని శ్రేణులకు చల్లా రామచంద్రారెడ్డి సూచించారు. గురువారం పుంగనూరు మండల టీడీపీ బూత్ కమిటీ నియమాక సమావేశం కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రరెడ్డి పాల్గొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని, నిత్యం ప్రజలపై ధరల భారాలు మోపడతం పాటు పన్నుల బాదుడుతో అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. మూడున్నరేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశమైందని, సంక్షేమం పేరుతో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలవురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులకు అన్యాయం

● టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. శ్రీను నాయక్



**గుంటూరు, నవంబరు 10(చైతన్యరథం):** జగనన్న పాలనలో రాష్ట్రంలో గిరిజనులకు చాలా అన్యాయం జరిగిందని, వారి పరిస్థితి చాలా దారుణంగా తయారైందని తెలుగుదేశం పార్టీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.శ్రీను నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముదున్నర ఏళ్లలో గిరిజనులకు ఎటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలు లేవని గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త పథకాలు లేవు, గతంలో ఉన్న పథకాలు రద్దుచేసి ఈ ప్రభుత్వం గిరిజనులపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. ఎస్టీ కార్పొరేషన్‌కు నిధులు లేవని, బీఏఎస్ సీట్లు లేవని, గిరి పుత్రిక పెళ్లి కానుక లేదని, గర్భిణీస్త్రీకి రూ. 5000 పథకం కూడా లేదని వివరించారు. జగనన్న ప్లాట్స్ కు కొంతమందికి అర్హత ఉన్నా ఇంకా ప్లాట్స్ ఇవ్వలేదని తెలిపారు. పెన్షన్ అర్హతులు ఉన్నాసరే ఇవ్వడం లేదన్నారు. గిరిజనులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం లేదని, కొత్తగా పెన్షన్ ఇవ్వడం లేదని, ఉన్న వాటిని పీకేస్తున్నారని మండిపడ్డారు. కొత్తగా జీవో నెంబరు 52 పెట్టి బీసీలను ఎస్టీలలో కలుపుతున్నారని, ఈ జీవో వల్ల గిరిజనులు ఇంకా దిగజారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మన జగనన్న మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని ఈ రోజు గిరిజన రిజర్వేషన్‌లు ఈ వైసీపీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందన్నారు. త్వరలో గిరిజనులు అందరు ఏకమై వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చాడానికి సిద్ధంగా ఉన్నామని శ్రీను నాయక్ హెచ్చరించారు.

# అసమర్ధ ప్రభుత్వాన్ని గద్దె దించండి: మాజీమంత్రి గొల్లపల్లి



**సఖినేటిపల్లి (చైతన్యరథం) నవంబరు 10:** అసమర్ధ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. అంతర్వేది కర గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతురాజు కృష్ణ వద్ద గ్రామశాఖ అద్యక్షులు దాసరి వాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి నిధులు కొరత ఉన్నప్పటికీ చంద్రబాబు ఎంతో గొప్పగా తీర్చిదిద్దారని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఒక వైపు ప్రజా సంక్షేమం, ఇంకో వైపు అభివృద్ధిని చేస్తూ దేశంలోనే ఉన్నతమైన రాష్ట్రంగా పరుగులు పెట్టించారని, రాజధాని, పోలవరం నిర్మాణాన్ని చేపట్టి వాటి ఫలితాలను ప్రజల ముందు పెట్టిన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. రాష్ట్రంలో అనేక పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ సమస్యను కొంత వరకు నిర్మూలించారని, అటువంటి గొప్ప ప్రభుత్వాన్ని ఓడించి దుర్మార్గపు ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని, ఎవరు గొప్ప పరిపాలన చేయగల నాయకులో ప్రజలు ఇప్పుడు తెలుసుకున్నారని మరల ప్రజలంతా చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ఎదురు చూస్తూన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు వెంకట రామరాజు, వనామాలి మూలాస్వామి, ముప్పర్తి నాని, ముప్పర్తి త్రివేణి, తాడి సత్యనారాయణ, సరాగుల రాజారత్నం, పిల్లా రాజబాబు, చెల్లుబోయిన సురేష్ , తాడి మోహన్ బాబు, యనుముల రమణ, లక్కు సత్య నారాయణ, నల్లి రాజు, గునిశెట్టి సూర్య నారాయణ, కొల్లాబత్తుల కుమార రత్నం, పాటి పరమేష్, కొడవటి సూరిబాబు, పాటి రామారావు, ముడకల నవీన్, పోతురాజు శ్రీనివాస్, కొల్లా బత్తుల రామస్వామి, గునిశెట్టి శ్రీనివాస్, పాటి నరసింహ, అడబాల శ్రీను, చెల్లుబోయిన శ్రీరామమూర్తి, గొనమండ సత్యనారాయణ, పాటి త్రిమూర్తులు, దాసరి అంజ నేయులు , పాటి ఏసు,గుబ్బల నాని, పాటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పనులు చేసే అధికారులపై ప్రైవేటు కేసులేస్తాం

● యరపతినేని శ్రీనివాసరావు



గురజాల (చైతన్యరథం) నవంబరు 10: మాచవరం మండలం తురకపాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ వారిపై 18 మందిపై కేసులు పెట్టడం, సర్పంచ్‌తో కేసు పెట్టించి ఏమీ గొడవ జరగకపోయినా, దెబ్బలేమి లేకపోయినా 307,306 కేసులు పెట్టి దాంట్లో 9వ తరగతి చదువుతున్న ఒక చిన్న కుర్రవాడిపై కూడా కేసు పెట్టి పైసాచికంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాటలు విని మాచవరం పోలీసులు పెట్టిన అక్రమ కేసుకి ఈరోజు హైకోర్టు "స్టే" విధించడం శుభపరిణామని యరపతినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. అక్రమంగా కేసులు పెట్టి చట్టాన్ని చేతిలోకి తీసుకుని వ్యవహరిస్తే ఇలాంటి పరిణామాలే జరగుతాయి అనే విషయం ఇప్పటికైనా మాచవరం ఎస్ఐ లాంటి వాళ్ళు గమనించాలన్నారు. అధికారం ఉంది కదా అని అధికార పార్టీ నాయకుడు చెప్పినట్టుగా ప్రవర్తిస్తే తప్పకుండా చట్టపరంగా పోరాడుతామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేకమైన పనులు చేసే అధికారుల్ని వదిలిపెట్టేలేదని, పార్టీ శ్రేణుల్ని ఇబ్బందులకు గురిచేసిన అధికారులపై ప్రైవేటు కేసులు వేస్తామని వ్యాఖ్యానించారు. టీడీపీ కార్యకర్తలను రక్షించకుంటామని, కార్యకర్తలందరూ కూడా మనోధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## రైతుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

● వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన బీ.వీ జయనాగేశ్వరరెడ్డి



ఎమ్మిగనూరు (చైతన్యరథం) నవంబరు 10: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని అనేక పంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు. గోనెగండ్ల మండలంలోని గోనెగండ్ల హెడ్ క్వాటర్‌లో పర్యటించిన ఆయన టమోటా పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాను అధికారంలోకి వస్తే ధరల స్థిరికరణ నిధిని ఏర్పాటు చేస్తానని ప్రకటించిన జగన్‌రెడ్డి ఇప్పటి వరకు ఎందుకు ఆ పనిచేయలేదన్నారు. భారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రైతుల్ని ఆదుకోవాలని అధికారులకు విన్నవించినా కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పేద రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయమంగళ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు




కైకలూరు (చైతన్యరథం) నవంబరు 10: రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామంలో టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భముగా జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఈ దేవపూడి గ్రామములో అంతర్గత సీసీ రోడ్లు వేసిన ఘనత మా ప్రభుత్వానిదేనని, కానీ ప్రభుత్వం ఆ సీసీ రోడ్లకు సరైన డ్రైనేజీలు లేకుండా చేయడంతో ప్రజలు అనారోగ్యానికి గురువ్వుతున్నారని అన్నారు. ఒంటరి మహిళ పెన్షన్లు, పెళ్లి కానుకలు మేమే ఇచ్చాము అని ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లి కానుకలు రద్దు చేశారు. ఆదరణ కానుక ఇచ్చి ఉపాధి కల్పించి వారి భరోసా ఇచ్చింది మా ప్రభుత్వమేనని అన్నారు.

## ఇప్పుడేమి సమాధానం చెబుతావు సాయిరెడ్డి?

● తన అల్లుడిని కాపాడుకునేందుకు పదరాని పాట్లు




విశాఖ (చైతన్యరథం) నవంబరు 10: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు శరత్‌రెడ్డిని ఈడీ అధికారులు అరెస్టు చేశారని, ఇప్పుడేమి సమాధానం చెబుతారు? విజయసాయిరెడ్డి! అని టిడిపి ప్రధాన కార్యదర్శి మహావ్మద్ నజీర్ వ్యాఖ్యానించారు. ఈడీ, సీబీఐల నుంచి తన అల్లుడిని కాపాడుకునేందుకు విజయసాయిరెడ్డి ప్రధాని మోదీ మెప్పు కోసం పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో విశాఖలో తిష్టవేసిన విజయసాయిరెడ్డి ప్రధాని పర్యటనకు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారి అన్నారు. ఈడీ, సీబీఐలు లిక్కర్ స్కామ్‌లు తమ పేర్లు బయట పెట్టకుండా వైసీపీ అగ్రనేతలు ప్రధానిని ప్రసన్నం చేసుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని నజీర్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అరేటి మహేష్, పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి నడిగట్ల శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో ఆర్‌టీఎస్ ట్రైనింగ్ కార్యక్రమం

● పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలు



పెడన (చైతన్యరథం) నవంబరు 10: పెడన నియోజకవర్గంలో అధినేత నారా చంద్రబాబునాయుడు సూచనలతో పార్టీ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా మచిలీపట్నం పార్లమెంట్ పెడన నియోజకవర్గంలో ఆర్‌టీఎస్ (రియల్ టైం స్ట్రాటజీ) ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో "ట్రైనర్లుగా" తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనకమేడల వీరా, మచిలీపట్నం పార్లమెంట్ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి, మచిలీపట్నం పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు ప్రవీణ్ ఉప్పలపాటి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పెడన టిడిపి ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు,పెడన నియోజకవర్గ పరిశీలకులు ఎస్.ఏడుకొండలు, రాష్ట్రతెలుగుదేశం పార్టీ కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, నాలుగు మండలాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, బూత్ కన్వీనర్స్, యూనిట్ ఇంఛార్జిలు, క్లస్టర్స్‌లు పాల్గొన్నారు.

## ఏ2.. ఇప్పుడేం చెబుతావు?: శావల దేవదత్



తిరువూరు (చైతన్యరథం) నవంబరు 10: మద్యం కేసులో విజయసాయిరెడ్డి పాత్ర ఖచ్చితంగా ఉందనే విషయం బట్టబయ లైందన్నారు. శరత్ చంద్రారెడ్డి విజయసాయిరెడ్డికి స్వయాన అల్లుడేననే విషయం అందరికి తెలుసునన్నారు. రాష్ట్రంలో మద్యం మాఫియా పెంచారనేందుకు శరత్ అరెస్టే నిదర్శనమన్నారు. విజయసాయి రెడ్డి నేతృత్వంలో కల్తీ మద్యం తాగి ఎందరో ప్రాణాలు కోల్పోయారని దేవదత్ పేర్కొ్నన్నారు. త్వరలో ఏ2 విజయ సాయిరెడ్డి కూడా మద్యం కేసులో జైలుకు వెళ్లక తప్పదన్నారు. వైసీపీ ప్రభుత్వం అభివృధి చెయ్యటం చేతకాదు గానీ, కానీ పేరు మార్పులను కొన సాగిస్తూనే ఉందన్నారు. కడపలో వేమన విశ్వవిద్యాలయంలో యోగి వేమన విగ్రహాన్ని తొలగించి వైఎస్సార్ విగ్రహాన్ని పెట్టటం పిచ్చి తుగ్లక్ పరిపాలనకు నిదర్శనమన్నారు. పేరు మార్పుతో పాటు విగ్రహాలను కూడా మార్చటం జగన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరింది అని దేవదత్ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి రాజేశ్వరరావు, కొత్తపల్లి ఆనంద్ స్వరూప్, పంది శ్రీను, దొడ్డ మాధవరావు, అవులోరి భార్గవ్‌రెడ్డి, పదిలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఢిల్లీ మద్యం స్కాంలో
టిడిపి చెప్పిందే నిజమైంది..
అరబిందో ఫార్మా ఎండీ
శరత్ చంద్రారెడ్డి,
వినయ్‌బాబు అరెస్ట్
విజయసాయి రెడ్డి అల్లుడు,
అలాగే ఆంధ్రా క్రికెట్
అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉన్న
శరత్ చంద్రారెడ్డిని
అరెస్ట్ చేసిన ఈడీ
ఇక ఏపిలో
వీళ్ళు చేసిన
అరాచకం
బయటపడాలి

# ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన విజయసాయిరెడ్డి అల్లుడు పెనాక శరత్ చంద్రారెడ్డి కంపెనీ ట్రైడెంట్ లైఫ్ నుంచి భారతి రెడ్డి కంపెనీ సాక్షిలో అక్రమంగా పెట్టిన పెట్టుబడులకి సాక్ష్యం

(xvi)Under Acts & Sections: U/s 120-B r/w 420, 409, 420, 477-A IPC and Sec.13(2) r/w 13(1)(c)&(d) of P.C.Act.,1988
(xvii)Name(s) of bailers / sureties and address: N.A.
(xviii)Previous convictions with case reference: Nil
(xix) Status of the accused: [illegible]
(i)Name: Sri P Sarath Chandra Reddy whether verified: Yes
(ii)Father's Name: Sri P.V.Ram Prasad Reddy.
(iii)Date / Year of Birth: 22.02.1985
[illegible]
…ion: The then Managing Director, M/s Trident Life Sciences Ltd
Plot No.46, Sidhartha Nagar, [illegible]
(viii) Whether [illegible]
(ix) Occupation: The then Managing Director, M/s Trident Life Sciences Ltd
(x) Address: Plot No.46, [illegible]
Hyderabad-500 038.
Whether verified: Yes
(xi)Provisional Criminal No: Nil
(xii)Regular Criminal No: (if known): Nil
(xiii)Date of arrest: Not arrested
(xiv)Date of release on bail: N.A.
(xv)Date on which forwarded to Court: N.A.
(xvi)Under Acts & Sections: U/s 120-B r/w 420, 409, 420, 477-A IPC and Sec.13(2) r/w 13(1)(c)&(d) of P.C.Act.,1[illegible]
(xvii)Name(s) of bailers / sureties and address: N.A.

…Ispat Sheets Ltd., M/s Gromore Fund Management Co. Ltd., M/s New Outlook Securities Ltd., M/s Super Finance Ltd., M/s Shakti Ispat Products Ltd., M/s Sivalakshmi Export Ltd., M/s Hingora Finvest (P) Ltd., M/s Artilegence Bio Innovations Ltd., M/s Kirti Electro Systems (P) Ltd., M/s Moon Enterprises (P) Ltd., M/s Stocknet International Ltd., M/s Sentia Developers Ltd., M/s Sugam Commodeal (P) Ltd., M/s Ramu Real Estate Developers (P) Ltd., M/s Satidham Syntex Ltd., M/s Chandelier Tracon (P) Ltd., M/s Jayalakshmi Textiles (P) Ltd., M/s Spume Solutions (P) Ltd., M/s ERES Projects (P) Ltd., M/s Satabdi Investments (P) Ltd., M/s Shrine Finance & Investments (P) Ltd., M/s Trident Life Sciences (P) Ltd., M/s TWC Infrastructure (P) Ltd., M/s Kanti Conductors Ltd., M/s Carnegie Logistics (P) Ltd., M/s Silver Oak Technologies (P) Ltd., M/s GR Intrachem Ltd., M/s Pallava Granite Industries (P) Ltd., M/s Excel Prosoft Ltd., M/s Aisurya warehousing Co. Ltd., M/s Nalcast Finance Ltd., M/s ZM Infotech Ltd. and M/s Sigma Oxyzen Ltd.; Individuals Sri M. Srinivasa Reddy, Sri [illegible] Srinivasa Raju, Sri A.K. Dandamudi, Sri K. Srinivasa Naidu & others.

| Sl.No. | Name of the Investor Company | Amount invested (Rs.in Crores). | | |
|---|---|---|---|---|
| | | M/s Jagathi | M/s Sandur Power | M/s Carmel Asia |
| 1 | Spume Solutions (P) Ltd., Hyderabad | 2.40 | - | |
| 2 | ERES Projects (P) Ltd., Hyderabad | 8.00 | - | |
| 3 | Satabdi Investments (P) Ltd., Bangalore | 35.50 | - | |
| 4 | Shrine Finance & Investments (P) Ltd., Bangalore | 19.50 | - | |
| 5 | Trident Life Sciences (P) Ltd., Hyderabad | 7.00 | - | |



# ఢిల్లీ లిక్కర్ స్కాంలో కీలకం ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్